అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

గురువారం 07 మార్చి 2024 పేజీలు : 04

అనంత టిడిపిలో అసమ్మతి సెగలు

- టికెట్లు ప్రకటించిన 9 స్థానాల్లో నాలుగు స్థానాల్లో భగ్గుమంటున్న తెలుగు తమ్ముళ్లు
- మడకశిర, గుంతకల్లులో రోడ్డు ఎక్కారు
- శింగనమల టిడిపి అభ్యర్థి శ్రావణికి అసమ్మతి సెగ



అనంతపురం, మార్చి 6 ప్రభాతవార్త బ్యూరో

ఉమ్మడి అనంతపురంజిల్లాలో టిడిపి టికెట్లు ప్రకటించిన పలు నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీలో అసంతృప్తిలు రాసుకుంటున్నారు. పార్టీ అధజష్టాన వర్గం అనంత నేతలు అసంతృప్తి నేతలను పిలిపించిపార్టీ అభ్యర్థుల విజయం కోసం పని చేయాల్సిందేనని ఆదేశించినప్పటికీ వారిలో పెద్ద మార్పు కనిపించడం లేదు. మడకశిర ఎస్సీ నియోజకవర్గంలో టిడిపి సీనియర్ నాయకుడు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి వర్గం తెలుగు తమ్ముళ్లు ఏకంగా రోడ్డు ఎక్కి నిరసన దిగుతున్నారు. మడకశిర టిడిపి అభ్యర్థిగా ప్రకటించిన డాక్టర్‌సునీల్ మార్చాల్సిందేనంటూ తిప్పేస్వామి వర్గీయులు ఇప్పటికీ పట్టుపడుతున్నారు. డాక్టర్ సునీల్ మాజీ ఎమ్మెల్యే ఈరన్న కుమారుడు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామికి, మా ఎమ్మెల్యే ఈరన్నకు పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే విధంగా గ్రూప్ తగాదాలు ఉన్నాయి. శింగనమల ఎస్సీ నియోజకవర్గంలో కూడా టిడిపి అభ్యర్థి బండారు శ్రావణికి అసమ్మతి సెగ తగులుతోంది. ఈ స్థానంలో వైసీపీ అభ్యర్థి వీరాంజినేయులు కూడా సొంత పార్టీ నాయకుల నుంచి ఇక్కట్లు ఎదుర్కొంటున్నాడు. టిడిపి అభ్యర్థిగా అధికారికంగా ప్రకటించిన బండారు శ్రావణి శింగనమల నియోజకవర్గం ద్విసభ్య కమిటీ సభ్యుడైన ముంటిమడుగు కేశవరెడ్డి, ఇంటికి వెళ్లి తన విజయం కోపం సహకరించాలని అభ్యర్థించింది. టిడిపి పార్టీ కోసం ఎంతో కష్టపడ్డానని, ఎవరో చెప్పింది విని నిజానిజాలు తెలుసుకోకుండా నా తమ్ముడు శ్రీనివాస్‌రెడ్డి పై నీవు స్వయంగా ఎస్సీ, ఎస్టీ కేసు ఎలా పెట్టావు..? ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టించుకుని మళ్లీ నీ విజయం కోసం పని చేయాలా..? మా మనసు ఎలా ఒప్పుతుంది అని ముంటిమడుగు కేశవరెడ్డి ప్రత్యేకంగా బండారు శ్రావణిని ప్రశ్నించినట్లు తెలిసింది. ఈ సంఘటన గల కారనాలు బండారు శ్రావణిశ్రీ వివరించినా కేశవరెడ్డి సంతృప్తి చెందలేదని, ఎన్నికల్లో నీ విజయం కోసం పని చేయలేదని తెగేసిచెప్పారు. ఈసంఘటన సోషల్ మీడియాలో కూడా వైరల్‌అవుతోంది. మాజీమంత్రి గుమ్మనూరు జయరాం వైసీపీవీడి టిడిపిఅధినేత చంద్రబాబు సమక్షంలో మంగళవారం టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. గుమ్మనూరు జయరాంకు గుంతకల్ టిడిపిటికెట్‌ఇస్తారని ప్రచారం జరుగుతోంది. జయరాం పార్టీలే రోజే గుంతకల్లు టిడిపి కార్యాలయం వద్ద టిడిపి కార్యకర్తలు నిరసనకు దిగారు. తాజా పరిణామాల పట్ల గుంతకల్లు మాజీఎమ్మెల్యే జితేంద్రగౌడ్,యాదవ్, జీవానందరెడ్డి తదితరులు అసంతృప్తితో ఉన్నారు. కళ్యాణదుర్గం స్థానంలో టిడిపి ఎమ్మెల్యే టికెట్‌ను అమిలినేని సురేంద్రబాబుకు పార్టీ అధిష్టాన వర్గం కేటాయించింది. దీంతో ఆ స్థానం టికెట్ కోసం ఆశించిన టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఉమా మహేశ్వరనాయుడు, మాజీ ఎమ్మెల్యే హనుమంతరాయ చౌదరి అసంతృప్తికి గురయ్యారు. ఈ పరిస్థితుల్లో ఆ ఇద్దరు నాయకులు కలిసి తన విజయం కోసం పని చేయాలని సురేంద్రబాబు కోరాలని భ్రూవించారు. ఇందులో భాగంగా మాజీ ఎమ్మెల్యే హనుమంతరాయ చౌదరిని కలవగా పార్టీఅధినేత చంద్రబాబునాయుడుని కలిసి వచ్చిన తర్వాత తననిర్ణయం చెబుతానని చెప్పినట్లు తెలిసింది. ఈపరిస్థితుల్లో సురేంద్రబాబు జనంలోకి వెళ్లి తన పని తాను చేసుకుంటూ ముందుకు వెళ్తున్నారు. రాయదుర్గం, రాప్తాడు, తాడిపత్రి, హిందూపురం, ఉరవకొండ స్థానాల్లో మినహా మిగతా శాసనసభ స్థానాల్లో తెలుగు తమ్ముళ్లు అసంతృప్తితో ఉండటం గమనించ దగిన విషయం.

అభ్యర్థులు ప్రకటించిన స్థానాల్లో కూడా లొల్లి..:

ఉమ్మడి అనంతపురం జిల్లాలోని 14 శాసనసభ స్థానాల్లో తొమ్మిది శాసనసభ స్థానాలకు మొదటిజాబితాలో తెలుగుదేశం అభ్యర్థులు ప్రకటించింది. అనంతపురం అర్బన్, గుంతకల్లు, పుట్టపర్తి, కదిరి, ధర్మవరం శాసన సభస్థానాలకు, అనంతపురం, హిందూపురం లోక్‌సభస్థానాలకు తెలుగు దేశం, జనసేన కూటమి అభ్యర్థులు ప్రకటించాల్సింది. బిజెపితో పొత్తు విషయం క్లారిటీ వస్తే రెండవ జాబితా ప్రకటించే అవకాశం కనిపిస్తోంది. రెండవజాబితా కత్తి మీద సాములాంటిదే. ధర్మవరం, అనంతపురం అర్బన్, గుంతకల్ స్థానాలను టిడిపినేతలతోపాటు జనసేన, బిజెపి నేతలు ఎక్కువ ఆశలుపెట్టుకోవడంతో అభ్యర్థులఎంపిక టిడిపిజాతీయఅధ్యక్షులు చంద్రబాబు నాయుడుకు కత్తి మీద సాము లాంటిదే అని పరిశీలకులు భావిస్తున్నారు. ధర్మవరం నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ, టిడిపి నియోజక వర్గ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ మద్దతు దారులకు ఒకరినొకరు ఘర్షణకు దిగి వాహనాలను ధ్వంసం చేసుకునే వరకు వెళ్లారంటే ధర్మవరం టికెట్ కోసం నేతల మధ్య పోటీ ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. అనంతపురం అర్బన్‌లో కూడా టిడిపి, జనసేన మద్దతు దారుల మధ్య నివురు కప్పిన నిప్పులా ఉన్నాయి. ఈ స్థానంలో కూడా టికెట్ కోసం ఒకవైపు జనేన నేతలు ప్రయత్నిస్తుండగా మరోవైపు టిడిపినేతలు గ్రూపులు వారీగా టికెట్ రేసులో పావులు కదుపుతున్నారు. వీరిని కాదని ఎన్నారైలు, ఇతర కొత్తవ్యక్తులుకూడా అనంతపురం అర్బన్ టికెట్ కోసం తెగ సన్నాహాలు చేస్తుండటంతో రాజకీయం రాష్ట్ర వ్యాప్తంగా రసవత్తరంగా మారింది.

నారా లోకేష్‌కు ఘన స్వాగతం

- సూగూరులో ప్రత్యేక పూజలు

పుష్పగుచ్ఛం అందిస్తున్న మంగేష్ , పూజలు నిర్వహిస్తున్న లోకేష్

హిందూపురం, మార్చి 6 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ శ్రీ సత్యసాయి జిల్లా పర్యటనకు బుధవారం చేరుకున్నారు. సాయంత్రం పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకోగానే హిందూపురం నుంచి ఆ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో తరలివెళ్ళి ఘన స్వాగతం పలికారు. అనంతరం జాతీయ రహదారి మీదుగా రాత్రి 8-30 గంటలకు హిందూపురం పట్టణానికి చేరుకున్న లోకేష్ శ్రీ సూగూరు ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా టిడిపి అధ్యక్షులు పార్థసారధి, మాజీ ఎంఎల్ఏ పల్లె రఘునాథ్‌రెడ్డి, స్థానిక నాయకులు రమేష్, ఎన్.ఆర్.రాఘవేంద్ర, అంజినప్ప, మంగేష్, చంద్రమోహన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. తదుపరి కొల్లకుంట వద్దకు చేరుకొంని రాత్రి అక్కడే బస చేశారు. గురువారం శంఖారావం సభలో పాల్గొని మడకశిరకు బయలుదేరి వెళ్తారు.



నిజం గెలవాలి-ఓటు అనే ఆయుధంతో గెలిపించాలి

- నారా భువనేశ్వరి పిలుపు - చంద్రబాబు అక్రమ అరెస్టుతో గుండెలాగిన కుటుంబాలకు పరామర్శ..ఆర్థిక సాయం - అండగా ఉంటామన్న భరోసా

మహిళలను ఉద్దేశించి మాట్లాడుతున్న నారా భువనేశ్వరి, చిత్రంలో కళ్యాణదుర్గం టిడిపి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు, రాయదుర్గం టిడిపి అభ్యర్థి కాలవ శ్రీనివాసులు ఉన్నారు

కళ్యాణదుర్గం, మార్చి 6 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం నియోకవర్గంలో టిడిపి అధినేత నారాచంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి బుధవారం నిజం గెలవాలి పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక టిడిపి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు ఆధ్వర్యంలో నారా భువనేశ్వరి పర్యటనకు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా కళ్యాణదుర్గం ప్రాంతంలో పర్యటనకు విచ్చేసిన నారా భువనేశ్వరికి మహిళలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున స్వాగతంపలికారు. అనంతరంచంద్రబాబు అక్రమ అరెస్టు తట్టుకోలేక గుండె ఆగిపోయిన కుటుంబాలను పరామర్శించారు. ముందుగా కళ్యాణదుర్గం మండలం, ఎం.కొండాపురం గ్రామం లో మృతి చెందిన కార్యకర్త నారాయణప్ప కుటుంబాన్ని పరామర్శించి, ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించి, మూడు లక్షల చెక్కు అందజేశారు. వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. తర్వాత ముద్దినాయనపల్లి గ్రామంలో మృతిచెందెఇన తలారి శ్రీరాములు కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సాయం అందజేసి, అండగా ఉంటామని తెలియజేశారు. చివరగా ఎం.కొత్తూరు గ్రామంలో పోతన్న కుటుంబాన్ని పరామర్శించి నివాళులు అర్పించి ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం కళ్యాణదుర్గం పట్టణంలోని అమిలినేని సురేంద్రబాబు క్యాంపు కార్యాలయం చేరుకుని అక్కడ వేలాదిగా తరలివచ్చిన మహిళలను ఉద్దేశించి ప్రసంగిస్తూ 14 సంవత్సరాల ముఖ్యమంత్రిగా నిత్యం ప్రజల కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం తపన పడుతూ ఆలోచించే వారని, రాష్ట్ర భవిష్యత్తును ఎలా తీర్చి దిద్దాలో ఆలోచనలతో గడిపే వారిని అన్నారు. పాలనలో కుటుంబాన్ని కూడా మరచి ప్రజా సంక్షేమం కోసమే ఆలోచన సాగించే వారిని పేర్కొన్నారు. స్కిల్ స్కాములో చేయని తప్పుకు అక్రమ కేసులు బనాయించి 52 రోజులు జైల్లో నిర్బంధించారని, ఈ సంఘటనను ప్రసార మాధ్యమాలలో చూసిన తెలుగుదేశం పార్టీ అభిమానులు, కార్యకర్తలు గుండెలాగి మరణించారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే వారిని పరామర్శించి ఆ కుటుంబాలకు అండగా నిలవాలని తలంపుతోనే నిజం గెలవాలి పర్యటన నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. తాను ఏనాడు బయటకు వచ్చిన సందర్భం లేదని, రావాలంటే భయపడే పరిస్థితులు ఉంటాయని భావిస్తున్న తరుణంలో కార్యకర్తలను కలుపుకోవడానికి పర్యటిస్తున్న సందర్భంలో తన కోసం వస్తున్న వేలాది మహిళలను టిడిపి కార్యకర్తలను చూసి ధైర్యం వచ్చిందని తెలిపారు. వైఎస్ఆర్‌సిపి పాలనలో అరాచకమే రాజ్యమేలిందని ఉద్యోగాలు లేక నిరుద్యోగుల జీవితాలు వెలగల బోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. నైపుణ్యాన్ని పెంపొందించేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ ఆలోచన చేస్తే ఎందరో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు నైపుణ్యాలను పెంచుకొని దేశ విదేశాల్లో రాణిస్తున్నారని అన్నారు. అందులో జరగని అవినీతిపై కేసులు పెట్టి వేదించారని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో ఎన్నికల కురుక్షేత్ర సంగ్రామం జరగబోతోందని ఈ యుద్ధంలో ఓటు అనే ఆయుధంతో నిజాన్ని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మరో 45 రోజులలో అరాచక పాలనకు చరమగీతం పాడుదామని పిలుపునిచ్చారు. ఈ రోజు మహిళా దినోత్సవం జరుపుకుంటున్న వేళ మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు పర్యటించారు.

సార్వత్రిక ఎన్నికల్లో మీడియా కీలక భూమిక పోషించాలి

- జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి,

హాజరైన మీడియా ప్రతినిధులు

అనంతపురం కలెక్టరేట్, మార్చి 6 ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికల్లో మీడియా కీలక పాత్ర పోషించాలని జిల్లాకలెక్టర్ ఎం.గౌతమి పేర్కొన్నారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో సార్వత్రిక ఎన్నికలు- 2024పై ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించగా ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల్లో మీడియా పాత్ర అత్యంత ముఖ్యమైందన్నారు. ఎన్నికల కోడ్ ఎప్పుడైనా వచ్చే అవకాశం వుందని, రానున్న సాధారణ, పార్లమెంట్ ఎన్నికల్లో పాత్రికేయులు ప్రజలకు సరైన సమాచారాన్ని అందించడంలో ముఖ్యపాత్ర పోషించాలన్నారు. ఎన్నికల కమీనన్ నియమ నిబంధనలను పాటిం చేలా మీడియా ప్రధాన భూమిక వహించాలన్నా రు. ఎన్నికల సన్నద్ధత, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, అప్‌డేట్స్, జిల్లాలో జరిగే పలువిషయాలను ఇతరఅంశాలపై సమాచా రం అందించాలన్నారు. ప్రజలకు, ఓటర్లకు అవసరమైన సమాచారాన్ని తెలియచేయడంలో మీడియా ప్రధానంగా వ్యవహరించాలన్నారు. పెయిడ్ న్యూస్‌కు సంబంధించి ఎన్నికల కమీషన్ నుండి కొన్ని సూచనలు వున్నాయని, ఇందుకోసం ఎంసిఎంసి వుంటుందని, నోడల్ అధికారి వుంటారని, కమిటీ సర్టిఫికేషన్ జరిగిన అనంతరం నిర్ణయించిన డిఐపిఆర్‌ఒ రేట్స్‌కు అనుగుణంగా పెయిడ్ న్యూస్ ప్రచురించాలన్నారు. ఎన్నికల వేళ రాబోయే రోజుల్లో మీడియా అవసరమైన సహాయ సహకారాలు అందించాలన్నారు. ఎన్నికల్లో ఓటర్లను చైతన్యపర్చడంలో మీడియా కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఏదైనా వార్తను ప్రచురించే ముందు ఫ్యాక్ట్ చెక్ సరిచూసుకుని ప్రచురించాలన్నారు. ఈ సందర్భంగా ఎంసిఎంసి అండ్ పెయిడ్ న్యూస్, తదితర అన్ని రకాల అంశాలపై హ్యాండ్లూమ్స్ అభివృద్ధి అధికారి బసవరాజు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఐఅండ్‌పిఆర్ డిఐపిఆర్‌ఒ గురుస్వామిశెట్టి, డిఆర్‌డిఎ పిడి నరసింహారెడ్డి, హార్టికల్చర్ డిడి రఘునాథరెడ్డి, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూకొఠారి, ఆల్ ఇండియా రేడియో ప్రోగ్రాం ఆఫీసర్ నాగేశ్వర్‌రెడ్డి, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

అనంత వైద్య కళాశాల వైద్యుల కృషి అభినందనీయం

- వైద్య విద్యార్థులు పరిశోధనలపై దృష్టి సారించాలి

- డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యవర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ డాక్టర్ కోరుకొండ బాబ్జి

మాట్లాడుతున్న డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ కోరుకొండ బాబ్జి

డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ కోరుకొండ బాబ్జిని సన్మానిస్తున్న దృశ్యం

అనంతపురం, మార్చి 6 ప్రభాతవార్త ప్రతినిధి

ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆచార్య ఎస్.మాణిక్యరావు, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆచార్య డాక్టర్ కె.ఎస్ఎస్.వెకటేశ్వరరావుల ఆధ్వర్యంలో వైద్యులతో వైస్ ఛాన్స్‌లర్ ముఖాముకి కార్యక్రమాన్ని వైద్యళాశాలలోని సమావేశంలో నిర్వహిం చారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ కోరుకొండ బాబ్జి మాట్లాడుతూ.. వైద్య విద్యార్థులు, వైద్య ఉపాధ్యాయులు, పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థులు, సూపర్ స్పెషాలిటీ వైద్యులు పరిశోధనలపై దృష్టి సారించి, వైద్య విధానంలో నూతన చికిత్స పద్ధతులపై, శస్త్ర చికిత్సలపై ఎప్పటికప్పుడు పరిజ్ఞానాన్ని పెంపొందించుకుంటేనే ప్రజల ఆరోగ్యాన్ని మనం కాపాడగలమని ఆ దిశగా విద్యాబోధనను చేయాలని తెలిపారు. అనంతరం ఎన్ఎస్ఎస్ స్మృతి వనంలో ప్రిన్సిపాల్, ఉమెన్ డాక్టర్స్, ఎన్ఎస్ఎస్ వైద్య విద్యార్థులతో కలిసి మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ షారోన్ సోనియా, డాక్టర్ కె.ఎల్.సుబ్రహ్మణ్యం, ఆచార్య డాక్టర్ నవీన్, ప్రొఫెసర్లు డాక్టర్ భాస్కర్, డాక్టర్ శంషాద్ బేగం, డాక్టర్ ఆత్మారామ్, డాక్టర్ శాంతిరెడ్డి, డాక్టర్ సుభాష్ చంద్రబోస్, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఆర్ఎంఓలు డాక్టర్ పద్మజ, డాక్టర్ హేమలత, ఐఎంఎ ఉమెన్స్ వింగ్ డాక్టర్లు డాక్టర్ కుసుమ, డాక్టర్ సుమన గోపిచంద్, డాక్టర్ విజయ్‌కుమార్, డాక్టర్ నీలిమచౌదరి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఆదిరెడ్డి పరదేశీనాయుడు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న దృశ్యం

రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం అమలు కావాలంటే

సైకో జగన్‌ను ఇంటికి సాగనంపాల్సిందే

- అంబేద్కర్ రాజ్యాంగానికి తూట్లు పొడిచిందే జగనే - పెనుకొండ టిడిపి, జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి సవిత

సవితమ్మకు గజమాలతో స్వాగతం పలుకుతున్న దృశ్యం, సవితమ్మకు పూలవర్షంకురిపిస్తున్న చిన్నమంతురు గ్రామస్తులు , రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బిఆర్.అంబేద్కర్ గురించి మాట్లాడుతున్న సవితమ్మ

రొద్దం, మార్చి 6 ప్రభాతవార్త

సత్యసాయిజిల్లా పెనుకొండనియోజకవర్గం రొద్దం మండల చిన్నమంతురు గ్రామానికి గత సంవత్సరం గ్రామస్తుల కొరిక మేరకు అంబేద్కర్ విగ్రహాన్ని సవిత విరాళంగా అందజేశారు. నేడు విగ్రహ ఆవిష్కరణకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం విగ్రహ ఆవిష్కరణ చేసి మాట్లాడుతూ.. రాజ్యాంగ నిర్మాత, భారతదేశం మొట్టమొదటి న్యాయశాఖ మంత్రి డాక్టర్ బీమ్‌రావ్ అంబేద్కర్ అని అందరివాడు అంబేద్కర్ అణగారిన వర్గాల సామాజిక, ఆర్థిక సాధికారత కోసం జీవితాంతం పరితపించిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు. అంబేద్కర్ గురించిమ ఆట్లాడుకోవడం అనేది మన అదృష్టంతోపాటు అది ఆయన గొప్పతనం అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు, కార్యకర్తలు, దళిత సంఘాల నాయకులు, కులస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఎన్నికల విధుల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- రిటర్నింగ్ అధికారి కరుణకుమారి

రాయదుర్గం, మార్చి 06 ప్రభాతవార్త:

మాట్లాడుతున్న ఈఆర్ఓ కరుణాకుమారి.

ఎన్నికల విధుల్లో అధికారులు తమకు కేటాయించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని రాయదుర్గం నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి కరుణాకుమారీ అధికారులకు సూచించారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో డిఎస్పీ శ్రీనివాసులు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, సెక్టార్ ఆఫీసర్లు, తహసీల్దార్లతో ఎన్నికల ఏర్పాట్లపై సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అన్ని పోలింగ్ కేంద్రాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గతంలో జరిగిన ఎన్నికల్లో ఎన్ని పోలింగ్ కేంద్రాల్లో సమస్యలు, గొడవలు, పోలింగ్ వాయిదా, కేసుల వివరాలు తెలపాలని పోలీస్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. నియోజకవర్గంలో 108సమస్యాత్మకంగా పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు అందులో ఓటు వేయకుండా వెనక్కు పంపిన సందర్భాలు ఉన్నాయా అంటూ ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో అధికారులు బాధ్యతగా అలర్ట్‌గా ఉండాలని ముఖ్యంగా ఉన్నతాధికారులతో కమ్యూనికేషన్ గ్యాప్ రాకుండా సమస్య వచ్చినప్పుడు తక్షణమే స్పందించాలని, సమాచారాన్ని తక్షణమే ఉన్నతాధికారులకు తెలపాలన్నారు.

ఎన్నికల విధుల్లో వాలంటీర్లు, పీల్డ్ అసిస్టెంట్లు పాల్గొంటే కఠిన చర్యలు: ఎన్నికల ప్రచారంలో కానీ, విధుల్లో కానీ వాలంటీర్లు, పీల్డ్ అసిస్టెంట్లు పాల్గొంటే కఠిన చర్యలు ఉంటాయని ఈఆర్ఓ హెచ్చరించారు. లోక్‌సత్తా పార్టీ నాయకుడు బాబు, తెలుగుదేశం పార్టీ పట్టణాధ్యక్షుడు పసుపులేటి రాజు లేవనెత్తిన ప్రశ్నకు సమాధానంగా ఆమె మాట్లాడుతూ గత రెండు రోజులుగా పత్రికల్లో వచ్చిన వార్తలను కలెక్టర్‌కు, రాష్ట్ర ఎన్నికల కమీషన్‌కు ఫిర్యాదు చేసినట్లు ఆమె తెలిపారు. వాలంటీర్లు పీల్డ్ అసిస్టెంట్లకు ఇచ్చిన బాధ్యత ఓటర్లకు అవగాహన కల్పించడం ఒక్కటే దీనిని సాకుగా చూసి అభ్యర్థి వెంట వెళ్లడం సరికాదన్నారు. వీరు ఎట్టి పరిస్థితుల్లో ఎన్నికల విధుల్లో పాల్గొనకూడదని, పాల్గొంటే కఠిన చర్యలతో పాటు కేసులు కూడా నమోదు అవుతాయని ఆమె హెచ్చరించారు.

రాజకీయ పార్టీలతో సమావేశం : ఓటునమోదు కార్యక్రమం నిరంతరంగా జరుగుతుందన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేంతవరకు మార్పులు, చేర్పులు అవకాశం కల్పించినట్లు ఆమె తెలిపారు. ముఖ్యంగా తొలగింపుల విషయంలో ఎన్నికల కమీషన్ నిర్ణయం మేరకే జరుగుతుందన్నారు. ఇంటి వద్దకే ఓటింగ్ విషయంలో నడవలేని 85సంవత్సరాలు ఉన్న వృద్ధులకు, 60శాతం వికలాంగత్వం ఉన్న వికలాంగులకు అవకాశం కల్పిస్తారని ఆమె తెలిపారు. పోలింగ్ కేంద్రాల మార్పులు ఎక్కడా జరగలేదని రాజకీయ పార్టీలకు సూచించారు.

మీ పవిత్ర బంధం సుఖసంతోషాలతో హాయిగా సాగాలి... బండి క్రిష్టప్ప

డి.హీరేహాళ్, మార్చి 06 ప్రభాతవార్త:

వధూవరులను ఆశీర్వదిస్తున్న బండిక్రిష్టప్ప

మీ పవిత్ర బంధం సుఖ సంతోషాలతో హాయిగా సాగిపోవాలని రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షుడు నాయకుల బండిక్రిష్టప్ప నూతన దంపతులను దీవించారు. బుధవారం ఆయన ఆ సేవా సమితి సభ్యులు అజయ్‌టైలర్ రఘు, నాయకుల బండి ఆంజి మిత్రులతో కలిసి ఈ వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. రాయదుర్గం పట్టణం భంభం స్వామి ఆశ్రమంలో జరిగిన గొర్ల తిప్పయ్య వారి జయమ్మ,రుద్రప్ప దంపతుల ఆహ్వానం మేరకు పెళ్లి వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులు శ్రావణి-ఓబులేష్‌లను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మిత్రులు విశ్రాంతి ఉద్యోగి గొల్ల గోపాల్, చిరు వ్యాపారి గాజుల భీమరాజులు తదితరులు పాల్గొన్నారు.

15వ ఆర్థిక సంఘం నిధులను తాగునీటి కోసమే వాడండి.... ఎంపిడిఓ

- మహిళా సర్పంచుల స్థానంలో సభలో భర్తలు

- సమస్యలపై లెవనెత్తిన మహిళా సర్పంచ్ భర్త ముక్కన్న...

రాయదుర్గం రూరల్, మార్చి 06 ప్రభాతవార్త:

సమావేశంలో మాట్లాడుతున్న తహసిల్దార్ చిట్టిబాబు

సభా ప్రంగణంలో సమాస్యలను వివరిస్తున్న మహిళ సర్పంచ్ భర్త ముక్కన్న

గ్రామాల్లో వేసవి కాలం సమీపిస్తుండటంతో సర్పంచులు, సంబంధిత అధికారు లు 15వ ఆర్థిక సంఘం నిధులను సిసిరోడ్లు ఏర్పాటుకు కాకుండా కేవలం తాగునీటి సమస్య పరి ష్కారానికి వాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎంపిడిఓ అల్లాబకాష్ పేర్కొన్నారు. పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయంలో బుధవారం ఎంపిపి విద్యావతి అధ్యక్షతన ఎంపిడిఓ అల్లాబకాష్ ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమవేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు ఇబ్బందులు పడకుండా తాగునీటిని అందించాల్సిన బాధ్యత సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులపై ఉందన్నారు. ఉన్న నిధులతోనే తాగునీటి సమస్యను తలెత్తకుండా చూసుకోవాలన్నారు. అనంతరం ఏఓ మహేంద్ర మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 10,168మంది రైతులకు గాను రూ.18.15కోట్ల నిధులను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇన్‌పుట్‌సబ్సీడి విడుదల చేయడంతో రైతల ఖాతాల్లో డబ్బుల జమా అవుతాయన్నారు. మండల సర్వసభ్యసమావేశంలో మహిళా సర్పంచుల స్థానంలో భర్తలు ప్రత్యేక్షమవ్వడం సభా ఉల్లంగనకు దారితీస్తుందని, నాగిరెడ్డిపల్లి గ్రామ పంచాయితీ సర్పంచ్ గంగమ్మ మండల సమావేశానికి హాజరు కాకపోవడంతో భర్త ముక్కన హాజరై సభలో లేచి నీటి సమస్యపై గళమెత్తారు. సభ్యులంతా ఒక్కసారిగా అటువైపుచూపి మెణికుండిపోయారు.అదేవిదంగా మండల వైస్ ఎంపీపీ శాంతాబాయి సమావేసనికి హాజరుకాకపోవడంతో తనయుడు లోకేష్ హాజరయ్యారు. సమావేశం ప్రారంభంలోనే ఎంపిడిఓ అల్లాబకాష్ సభ్యులు కానీ వారు దయచేసి సమావేశం నుండి బయటికి వెళ్లాలని ఎంతచెప్పినప్పటికి సమావేశంలో ఉండటం లేచి సమస్యపై లేవనెత్తడం ఏమిటని సభ్యులు అసహనం వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో తహసిల్దార్ చిట్టిబాబు,సర్పంచ్‌లు ఎంపీటీసీలు ఆన్నిశాఖాల ఆదికారులు పాల్గొన్నారు.

నేడు ఎంపి సమావేశాన్ని విజయవంతం చేయండి

శెట్టూరు, మార్చి 6 ప్రభాతవార్త

మండల కన్వీనర్ శివన్న యాదవ్

మండలపరిధిలోని అన్నిగ్రామ పంచాయితీల ప్రజా ప్రతినిధులు, ముఖ్య నేతలు, మండల కన్వీనర్లు, సర్పంచులు, ఎంపిటిసిలు, ఎంపిపిలు,జడ్పిటిసిలు, సచివాలయ కన్వీనర్లు బూత్ కమిటీ కన్వీనర్లు, గృహ సారధులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, స్టోర్ డీలర్లు ఆనిమేటర్లు గ్రామ వాలెంటీర్లు వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తారు. ప్రతి ఒక్కరూ తప్పకుండా హాజరయ్యి సమావేశాన్ని విజయవంతం చేయవలసిందిగా మండల కన్వీనర్ శివన్న యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఓటు హక్కు వజ్రాయుదం లాంటిది....

రాయదుర్గం రూరల్, మార్చి 06 ప్రభాతవార్త:

సమావేశంలో మాట్లాడుతున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి....

ఓటు హక్కు వజ్రాయుదం లాంటిదని యువత ఆలోచించి ఓటు వేస్తే ఒక సమర్థవంతమైన నాయకున్ని ఎన్నుకునేందుకు అవకాశాన్ని కల్పిస్తుందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కరుణాకుమారి విద్యార్థులకు సూచించారు. బుధవారం కళాశాల ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి కరుణాకుమారీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈఆర్ఓ మాట్లాడుతూ ఓటు నమోదు చేసుకోవడం, నిర్లక్ష్యం, నిరాశక్తిని వదిలి ఓటు హక్కును యువత ఖచ్చితంగా వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం తహసీల్దార్ చిట్టిబాబు మాట్లాడుతూ ఓటు హక్కు వినియోగం పైనే సీప్ కార్యక్రమం ముఖ్యఉద్దేశమన్నారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు ఓటు హక్కుపై ఎన్నికల కమీషన్ ద్వారా విడియోను ప్రదర్శించారు. విద్యార్థులు మాట్లాడుతూ ఓటును అమ్ముకొని అసమర్థ నాయకులకు ఐదేళ్లు ఓటును తాకట్టు పెట్టుకోకూడదన్నారు. సమర్థవంతమైన నాయకులను ఎన్నుకోవడం యువత ఆదర్శంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, ఎన్ఎస్‌ప్రోగ్రామ్ ఆఫీసర్ డి.నారాయణ, ఎం.రామక్రిష్ణ, గొడ్డప్పలతో పాటు అధ్యాపకులు బాబు, రాధాక్రిష్ణ, వినోద్, దేవదాస్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ

బెలుగుప్ప, మార్చి 6 ప్రభాతవార్త

బాబుషూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రలను పంపిణీ చేస్తున్న విక్రమ సింహా

మండల పరిధిలో రమణేపల్లి గ్రామంలో బాబుషూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ అని పయ్యావుల కేశవ సోదరుడు పయ్యావుల శ్రీనివాసులు, పయ్యావుల విక్రమ సింహా ఆధ్వర్యంలో బాబుషూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్‌ప్రసాద్, జిల్లా బిసి కార్యదర్శి మల్లికార్జున, పెద్ద తిప్పయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌సిక్స్ పథకాలను ప్రజలకు వివరించి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఉరవకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్‌ను గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబును చూడాలని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విజ్ఞాన వైజ్ఞానిక ప్రదర్శన

బెలుగుప్ప, మార్చి 6 ప్రభాతవార్త

మెమెంటోలను అందజేస్తున్న కరస్పాండెంట్ మారెన్న

మండల కేంద్రంలో సన్‌రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విజ్ఞాన వైజ్ఞానిక ప్రదర్శించారు. కరస్పాండెంట్ మారెన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ప్రదర్శనకు ముఖ్య అతిథిగా తహశీల్దారు హరినాథ్, మండల అభివృద్ధి అధికార సుబ్బరాజు, శ్రీనివాస విద్యానికేతన్ కరస్పాండెంట్ శ్రీనివాసులులు ప్రయోగ శాలలను రిబ్బన్ కట్ చేసి ఈ ప్రయోగ శాలను ఏర్పాటు చేసిన చిన్నారులతో ఏ విధంగా చేశారు, ఎలా చేశారని వారితో ముచ్చటించారు. ఆ ప్రయోగాల గురించి విద్యార్థులు వచ్చిన ప్రభుత్వ పాఠశాలలు, ఆ సమాచారాన్ని అందిస్తూ గ్రామాల నుంచి వచ్చిన వారి తల్లిదండ్రులకు కూడా వారు చేసిన ప్రయోగాలను చేసి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్‌మారెన్న మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం విజ్ఞాన, వైజ్ఞానిక ప్రదర్శనను నిర్వహిస్తున్నామని, విద్యార్థుల్లో మేధా శక్తిని పెంపొందిస్తుందని తెలిపారు. పిల్లలు ఒకరికొకరు ప్రయోగాలు చేయడానికి పోటీ పడ్డారు. ప్రయోగాలు చూస్తుంటే వచ్చిన ఉపాధ్యాయుల బృందం ఎంతో ఆసక్తిగా గమనించారు. అనంతరం క్విజ్ పోటీలను నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల బృందం, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

టిడిపి అభ్యర్థికి కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు

శెట్టూరు, మార్చి 6 ప్రభాతవార్త

రోడ్డుకు ఇరువైపులా మొలసిన చెట్లను తొలగిస్తున్న దృశ్యం

మండలంలోని కైరేవు ప్రధాన రహదారి గుంతల మయమై దారికి ఇరువైపులా కంపచెట్లతో పేరుకుపోవడంతో వాహన దారులకు చాలా ఇబ్బందిగా ఉండేది వాహనరాకపోకలకు ఇబ్బంది ఉండేది అని గ్రామస్తులు ఈ విషయాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు కళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లారు వెంటనే స్పందించిన సురేంద్రబాబు జెసిబి సహాయంతో రోడ్డు ఇరువైపులా ఉన్న కంప చెట్లను తొలగించి గుంతలు మయమైన రోడ్డుకు మట్టిని వేసి చదును చేసి వాహనాలు రాకపోకలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చేసినందుకు గ్రామస్తులు తెలుగుదేశం అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరియన్న, బ్రహ్మయ్య, విరరుపాక్షి, ఆదెప్ప, తదితరులు పాల్గొన్నారు.

మూడు లక్షల విలువగల వాటర్ ప్యూరిపైయర్ అందించిన మెట్టు

కణేకల్లు, మార్చి 06 ప్రభాతవార్త:

నూతన పూర్‌పైర్‌ను అందించిన దృశ్యం

మండల పరిధిలోని కణేకల్లుక్రాస్ గురుకుల పాఠశాల యందు విద్యార్థులకు త్రాగునీరు వలన ఇబ్బంది పడుతుండడంతో రాయదుర్గం వైసీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి దృష్టికి తీసుకు వెళ్లడంతో స్పందించిన ఆయన రూ.3లక్షల విలువ గల క్యూరుపైర్ వాటర్ ఫిల్టర్‌ను గురుకుల పాఠశాలకు విరాళంగా అందించారు. ఈ ప్యూర్‌పైర్ వాటర్ వలన విద్యార్థులకు ఆరోగ్యపరంగా ఏసమస్య లేకుండా ఉంటుందని అధ్యాపకులు తెలిపారు. మూడు లక్షల విలువగల వాటర్ ప్యూరిపైయర్‌ను అందించినందుకు వైసీపీ సమన్వయకర్త, రాయదుర్గం అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డికి విద్యార్తులు కృతజ్ఞతలు తెలిపారు.

కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోండి

మాట్లాడుతున్న రమేష్‌రెడ్డి

హిందూపురం టౌన్, మార్చి 6 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మినిస్ట్రీ ఆఫ్ అగ్రికల్చర్ సెంట్రల్ సీడ్ డైరెక్టర్ రమేష్‌రెడ్డి అన్నారు. బుధవారం హిందూపురం పట్టణంలోని 11వవార్డు ఆంజనేయస్వామి ఆలయం ఆవరణలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న హర్గర్ సోలార్ పథకంపై వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రమేష్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సామాన్య, పేద, మధ్యతరగతి ప్రజల కోసంనవినూత్నమైన పథకాలను తీసుకొస్తోందని వాటిని క్షేత్రస్థాయిలో ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రధానమంత్రి సూర్యోదయ యువజన పథకం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ పథకంలో రిజిస్ట్రేషన్ చేసుకుంటే ఇంటిపై సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని వీటికి అయ్యే ఖర్చులో 40 శాతం కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ కూడా ఇస్తుందన్నారు. తద్వారా ఉత్పత్తి అయిన విద్యుత్‌ను మనం వాడడంతో పాటు మిగిలిన విద్యుత్‌ను అమ్ముకోవచ్చని ఒక యూనిట్‌కు 4 రూపాయల చొప్పున కొనుగోలు చేస్తారని తెలిపారు. ఈ పథకం ద్వారా ఆదాయ వనరులు కూడా సమకూరుతాయన్నారు. ప్రతి ఒక్కరు ఈ పథకానికి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ డిపార్ట్‌మెంట్ హెడ్ పోస్టుమాస్టర్ మార్కండేయ, బిజెపి పట్టణ అధ్యక్షులు నగేష్, 11వవార్డు కౌన్సిలర్ అంజలి రమేష్‌రెడ్డి, బిజెవైఎం జిల్లా అధ్యక్షులు రవితేజరెడ్డి, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య శిబిరంలో 448మందికి పరీక్షలు...

డి.హీరేహాళ్, మార్చి 06 ప్రభాతవార్త:

జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న వైద్యాధికారి శ్రావణ్‌కుమార్...

పరీక్షలు చేయించుకుంటున్న ఎంపిడిఓ రఘునాథ్

జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో వైద్య ఆరోగ్య సిబ్బంది 448మందికి పరీక్షలు నిర్వహించి చికిత్సలు చేసినట్లు వైద్యాధికారి శ్రావణ్‌కుమార్ తెలిపారు. బుధవారం డి.హీరేహాళ్ మండలంలోని ఓబుళాపురం గ్రామంలో సచివాలయం ఆవరణలో ఎంపిడిఓ జి.రఘునాథ్ ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. వివిధ రకాల వ్యాధులతో సతమతమతువున్న ఓబుళాపురం గ్రామానికి చెందిన రోగులు ఈ శిబిరంకు హాజరయ్యారని వ్యాధులకు అవసరమైన పరీక్షలు చేసి చికిత్సలు అందించి తగిన మందులు మాత్రలు పంపిణీ చేసినట్లు వైద్యాధికారి చెప్పారు. ఈ ఆరోగ్య సురక్ష శిబిరంకు నిపుణులైన వైద్యులు మోహన్‌సాయి, ప్రదీప్, డి.హీరేహాళ్ పిహెచ్‌సి వైద్యురాలు నాజిన్ రోగులకు పరీక్షలు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ వైద్య శిబిరంలో పాలనాధికారి బలరామారావు, వైద్య ఆరోగ్య సిబ్బంది సూపర్‌వైజర్ శాంతకుమారి, ల్యాబ్ టెక్నిషియన్ ప్రతాప్, ఫార్మసిస్ట్ శివయ్య, ఎంఎల్‌హెచ్‌పిలు భువనేశ్వరి, మల్లిక, జోహరి, ఆరోగ్య కార్యకర్తలు శివకుమార్, గురునాథ్, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

పార్టీ నాయకులతో సమావేశమైన ఎంపి తలారి రంగయ్య

కుందుర్పి, మార్చి 6 ప్రభాతవార్త

మాట్లాడుతున్న ఎంపి తలారి రంగయ్య

మండలకేంద్రంలో కళ్యాణదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ తలారి రంగయ్య వైఎస్ఆర్‌సిపి జడ్పిటిసి రాధాస్వామి మండల కన్వీనర్ సత్యనారాయణ శాస్త్రి ఎంపిపి కమల నాగరాజు గ్రామ సర్పంచు ఎంపిటిసిలు వాలెంటీర్లు, గృహ సారధులు సచివాలయం కన్వీనర్లు, ప్రజలు, ప్రతినిధులు, గ్రామ పంచాయితీ బూత్ కమిటీ కన్వీనర్లుతో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో జగన్‌ను ఎక్కువ మెజార్టీతోగెలిపించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వైకాపా నాయకులు, కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. జగన్ సంక్షేమ పథకాలు మళ్లీ రావాలంటే జగన్‌ను గెలిపించుకోవాలన్నారు.

ఐఎస్ఐ ముద్ర ఉన్న ఉత్పత్తులే వినియోగించాలి.

- హల్మార్క్ ఉన్న బంగారమే స్వచ్ఛమైనది

శ్రీసత్యసాయి జిల్లా (వైద్యం), మార్చి06, ప్రభాతవార్త

శిక్షణలో పాల్గొన్న సర్పంచ్‌లు, కార్యదర్శులు

అభివృద్ధి పనుల్లో భారతీయ ప్రమాణాల ఆవశ్యకతపై శ్రీసత్యసాయి జిల్లాలోని గ్రామ పంచాయితి సర్పంచ్‌లు, కార్యదర్శులకు బిఐఎస్ అధికారులు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారు. నాలుగు రోజుల పాటు జిల్లా కేంద్రం పుట్టపర్తి ఎంపిడిఓ కార్యాలయంలో జరగే ఈ శిక్షణకు విడతల వారిగా అన్ని గ్రామాల ప్రతినిధులు హాజరవుతున్నారు. బిఐఎస్ విజయవాడ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో ఎస్పిఓ అభిసాయి ఇట్ట పంచాయితీ అధికారులకు భారతీయ ప్రమాణాల గురించి వివరించారు. గ్రామ పంచాయితీల పరిధిలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలలో భారతీయ ప్రమాణాలు పాటించాల్సిన విధానం ఉత్పత్తుల వారిగా ఉన్న ప్రమాణాలను వివరించారు. భవన నిర్మాణం, రోడ్లు ,పాఠశాలల నిర్వహణ,నీటి సరఫరా,వ్యవసాయం తదితర అంశాల్లో ఏయే ప్రమాణాలు భారత ప్రభుత్వం రూపొందించిందో వివరించారు. వస్తువులు ఖరీదుచేసేముందు ఐఎస్ఐ ముద్రతప్పక చూడాలని హోల్మార్క్ ధృవీకరణ పొందిన బంగారు అభరణాలు మాత్రమే ఖరీదు చెయ్యలని సూచించారు.హోల్మార్క్ ఉంటే అది స్వచ్ఛమైన బంగారం అన్నారు. బిఐఎస్ కేర్ యాప్ వినియోగదారుల ఆయుధం అన్నారు. అభరణాల మీద ముద్రించే హెచ్ యుఐడి నంబరు ద్వారా క్షణాల్లో బంగారు ఆభరణాల స్వచ్ఛత,ఎక్కడ హోల్మార్కింగ్ చేశారనే విషయాలు తెలుసుకోవచ్చని తెలిపారు. వివిధ ఉత్పత్తులపై ఐఎస్ఐ ముద్రలతో కింద ఉండే సియమ్ఎల్ నంబరు ద్వారా వస్తువుల నాణ్యతను పరిశీలించుకొనే అవకాశం ఉందని ఏదైన ప్రమాణాల పరమైన ఫిర్యాదులకు ఈ యాప్ ఉపయోగపడుతుందని వెల్లడించారు.

కౌన్సిలర్ భర్త ఆత్మహత్య

- పోస్టుమార్టం చేయడంలో డాక్టర్ల నిర్లక్ష్యం

- సూపరింటెండెంట్‌ను నిలదీసిన ప్రజాప్రతినిధులు

సూపరింటెండెంట్‌ను నిలదీస్తున్న కౌన్సిలర్లు

హిందూపురం, మార్చి 6 ప్రభాతవార్త

ఆర్థిక సాయం చేస్తున్న వేణురెడ్డి

హిందూపురం మున్సిపాలిటీలోని 34వవార్డు వైసిపి కౌన్సిలర్ మణి భర్త నాగరాజు కుటుంబ సమస్యల కారణంగా క్రిమిసంహారకమందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోస్టుమార్టం చేయడంలో హిందూపురం ప్రభుత్వాసుపత్రి డాక్టర్లు పూర్తిగా నిర్లక్ష్యం వహించడంతో మున్సిపల్ ప్రజాప్రతినిధులు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. వివరాలు ఇలా వున్నాయి. మేళాపురం ప్రాంతానికి చెందిన నాగరాజు మద్యానికి బానిసై ఈ క్రమంలోనే ఇంట్లో గొడవపడి ఆత్మహత్యాయత్నం చేశాడు. స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించగా బుధవారం తెల్లవారుజామున మృతి చెందాడు. మధ్యాహ్నం అవుతున్నప్పటికి పోస్టుమార్టం చేయడంలో డాక్టర్లు పట్టించుకోకపోవడంతో విషయం తెలుసుకున్న సీనియర్ నాయకులు కొండూరు వేణుగోపాల్‌రెడ్డి, మున్సిపల్‌వైస్‌చైర్మన్లు బలరామిరెడ్డి, జబీవుల్లా, కౌన్సిలర్లు ఆసిఫ్, శివ, జయప్ప, గిరీష్, కొట్నూరు మల్లికార్జున, వెంకటనాగేంద్రబాబు, తదితరులతో పాటు వైసిపి నాయకులు ఆసుపత్రికి తరలివచ్చారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ రోహిల్‌కు బలరామిరెడ్డి పలుమార్లు ఫోన్లు చేసినప్పటికి రిసీవ్ చేయకపోవడంతో వెంటనే వారంతా సూపరింటెండెంట్ చాంబర్ వద్దకు చేరుకున్నారు. పోస్టుమార్టం చేయడంలో జరుగుతున్న జాప్యంపై రోహిల్‌ను నిలదీశారు. ఫోన్ చేస్తున్నా ఎందుకు లిఫ్ట్ చేయడంలేదని ప్రశ్నించగా సరైన సమాధానం చెప్పకపోవడంతో ప్రజాప్రతినిధులు ఆయన తీరుపై మండిపడ్డారు. అనంతరం మీడియాతో వారు మాట్లాడుతూ కౌన్సిలర్ భర్త చనిపోతే పోస్టుమార్టం చేయడంలో డాక్టర్లు ఇంత నిర్లక్ష్యంగా వుంటే సామాన్య ప్రజల పరిస్థితి ఇంక ఎలా వుంటుందని తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వాసుపత్రికి వచ్చే రోగులకు సరైన వైద్యం చేయకపోగా తమ ప్రైవేటు క్లీనిక్‌లకు వచ్చేలా డాక్టర్లు ఒత్తిడి చేస్తున్నారని విమర్శించారు. ఒకవైపు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి వైద్య రంగాన్ని పటిష్టం చేస్తూ ఖాళీ పోస్టులను భర్తీ చేస్తుండగా ఇలాంటి డాక్టర్ల నిర్వాకం వల్ల ఆ ఫలితాలు ప్రజలకు చేరకుండా పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్‌కు ఈ మొత్తం సంఘటనపై ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఎట్టకేలకు మధ్యాహ్నం తరువాత పోస్టుమార్టం జరిగింది. అనంతరం మృతదేహాన్ని ఇంటి వద్ద సందర్శించిన ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక, ఎంపి అభ్యర్థి శాంతమ్మ, తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కాగా వైసిపి నాయకులు గుడ్డంపల్లి వేణురెడ్డి కౌన్సిలర్ మణి కుటుంబానికి పార్టీ అండగా వుంటుందని అధైర్యపడవద్దని చెబుతూ ఆర్థిక సాయం అందించారు.

విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

- డిఆర్‌డిఎ పిడి నరసయ్య

శ్రీసత్యసాయిజిల్లా, మార్చి 06, ప్రభాతవార్త ప్రతినిధి:

సమావేశంలో మాట్లాడుతున్న డిఆర్‌డిఎ పిడి నరసయ్య

ప్రధానమంత్రి విశ్వకర్మయోజన పథకాన్ని అర్హులైనవారందరూ సద్వినియోగం చేసుకోవాలని డిఆర్‌డిఎ ప్రొజెక్టు డైరెక్టర్ నరసయ్య తెలియజేశారు. బుధవారం ఉదయంపుట్పర్తిలోని ఆర్.వి.జానకీ రామయ్యకల్యాణ మడపం నందు పిఎం విశ్వకర్మ యోజనపై సెమినార్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎంఎస్ఎంఇ అసిస్టెంట్ డైరెక్ట

03ATP06_03ATP06.qxd 07-03-2024 AM 12:36 Page 1

యువతలో నాయకత్వ లక్షణాలను వెలికి తీయడానికే సైబర్‌హుడ్ యూత్ పార్లమెంట్ - జెఎన్‌టియు ఉపకులపతి జివిఆర్.శ్రీనివాసరావు

అనంతపురం న్యూటౌన్, మార్చి 6 ప్రభాతవార్త

నెహ్రూ యూత్‌కేంద్ర, భారత ప్రభుత్వం యువజన వ్యహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ అనంతపురం, జెఎన్టఇయుఏ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఎన్ ఎస్ ఎస్‌యూనిట్‌సంయుక్త ఆధ్వర్యంలో జిల్లాస్థాయి సైబర్‌హుడ్ పార్లమెంట్‌కాలేజ్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా జెఎన్‌టియుఏ ఉపకులపతి జివిఆర్ శ్రీనివాస్‌రావు విచ్చేసి జ్యోతిప్రజ్వలన గావించి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. యువత రాజకీయాల్లోకి రావాలని కేవలం వృత్తి పరమైన విద్యనే కాకుండా, దేశ రాజకీయాల్లో అడుగులు పెట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ పార్లమెంట్‌లో భాగంగా వికసిత్‌భారత్, ఆత్మనిర్‌బర్ భారత్, ఎసియన్ గేమ్స్‌లో భారత్ సాధించిన పతకాలు, విదేశాంగ విధానం, ఇండియా అట్ 2047 అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ కలిగిన దేశంగా అవతరించనున్న భారత దేశం, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, చంద్రయాన్, భారతరత్న అవార్డులు వంటి అంశాలపై చర్చించారు. ఇందులో యువత లోక్ సభ స్పీకర్, ప్రధాన మంత్రి, హోం మంత్రిత్వ శాఖ అలాగే ప్రతిపక్ష నాయకుల స్థానంలో కర్చోని భారతదేశం యొక్క అభివృద్ధిపై ఉన్న సమస్యలను చర్చించారు. ఈ కార్యక్రమంలో ఉత్తమప్రతిభ కనబర్చిన యువతి యువకులకు, జ్ఞాపిక, ప్రశంసా పత్రాలను అందజేశారు. పాల్గొన్న ప్రతి ఒక్క రికి ప్రశంసా పత్రాలను బహుక రించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్‌పి మల్లికార్జున వర్మ, శ్రీదేవి, ఐసిడి ఎస్ ప్రాజెక్టు డైరెక్టర్, రిజిస్ట్రార్ సి.శశి ధర్, ఆచార్య టి.నారాయణరెడ్డి, ఎన్‌వైకె ఇన్‌చార్జ్ శ్రీనివాసులు, జాతీయ యువజన అవార్డు గ్రహీ త బిసాటి భరత్, జూరి మెంబర్, జువాలజీ లెక్చరర్ జి ఎల్ ఎన్ ప్రసాద్, ఓ ప్రణతి, రాష్ట్రపతి అవార్డు గ్రహీత జీవన్ కుమా ర్, జయ మారుతి, ఎన్ఎస్ ఎస్ ఇన్ చార్జ్ డా.వరలక్ష్మి, రిటైర్డ్ ప్రిన్సిపాల్ పి.రమేష్ నారాయణ, అర్బన్ బ్యాంకు డైరెక్టర్ సుంకర రమేష్, 400 మంది యువతీ యువకులు పాల్గొన్నారు.

బహుమతులను అందజేస్తున్న దృశ్యం

ఫోన్(2ఎ)ని విడుదల చేసిన నథింగ్ మార్చి 12 నుంచి మార్కెట్‌లో లభ్యం

అనంతపురం, మార్చి 6 ప్రభాతవార్త బ్యూరో

ఎంతగానో ఎదురుచూస్తున్న కొత్త స్మార్ట్ ఫోన్ ఆఫరింగ్ ఫోన్ (2ఏ)ని నథింగ్ ఈ రోజు ప్రకటించింది. ఫోన్ (2ఏ) రోజూ వారీ స్మార్ట్ ఫోన్ అనుభవాన్ని అందించడానికి అందుబాటులో ఉంది. నథింగ్ నైపుణ్యం, ఇంజినీరింగ్ పనితనంతో ప్రధాన వినియోగదారు అవసరాలను మరింత శక్తివంతంగా నెరవేరుస్తుంది. కొత్త ఆవిష్కరణలు డిజైన్స్‌ను అన్వేషించడాన్ని ప్రేమించే తమ స్మార్ట్ ఫోన్ నుంచి తమకు ఏంటి కావాలో, (కోరుకోని) ప్రజల కోసం ఉద్దేశించబడిన డివైజ్ ఇది శక్తివంతమైన విలక్షణమైన ప్రాసెసర్, సాటిలేని 50 ఎంపి డ్యూయల్ రియల్ కెమెరా, అదనపు ప్రకాశవంతమైన అమోలెడ్ డిస్ ప్లే, ప్రతి జోక్యంతో వేగవంతమైన సాఫీ అనుభవం అందించే సహజమైన ఓఎస్. ఈ సంవత్సరం మా పురోగతిని పెంచే సంవత్సరం, ఫోన్(2ఏ) మా మొదటి అతి పెద్ద చర్య, ఫోన్ (2ఏ) ఎంతో మంది ఇష్టపడే సంథింగ్ ఆవిష్కరణలను మరింత మంది వ్యక్తులు అనుభవించేలా చేయబో తోంది. ఇది ఎల్లప్పటికీ ఉత్తమమైన ఉత్పత్తిగా మారుతుందని మేము విశ్వసిస్తున్నాం అని క్లార్ పి, నథింగ్, సీఈఓ సహ-స్థాపకులు అన్నారు. మీడియా టెక్, ఫోన్ (2ఏ)తో సహ-ఇంజినీరింగ్ చేసిన డైమెన్సిటీ 7200ప్రో ప్రాసెసర్ ని కలిగి ఉండటం వలన, రామ్ బూస్టర్ టెక్నాలజీతో, 20 జిబి(12జిబి +8జిబి) రామ్ ద్వారా మెరుగు పరచడిన అసమానమైన శక్తి, సామర్థ్యాలు, అత్యంత వేగాన్ని నిర్దారిస్తుంది. స్మార్ట్ క్లీన్ అడా ప్టివ్ ఎన్ టిఎఫ్ఎస్ వంటి అను కూలికరణతో, నథింగ్, మీడియా టెక్‌లు విద్యుత్ వినియోగాన్ని 10శాతం వరకు తగ్గించాయి. ఈ డివైజ్ మెరుగు పరచబడిన దీర్ఘ కాల జీవితంతో, భారీ 5000 ఎంఎహెచ్ బ్యాటరీ విఐ కలిగి ఉంది. వేగవంతమైన పవర్- అప్స్ కోసం 45 డబ్ల్యూ పాస్ట్ చార్జింగ్‌ను మద్దతు చేస్తుంది. ట్రూ లెన్స్ ఇంజన్ ద్వారా మద్దతు చేయబడిన లోపర హితమైన డ్యూయల్ 50 ఎంపిరియల్ కెమెరా, 32 ఎంపి ఫ్రంట్ కెమెరాతో ఫోన్ (2ఏ) కచ్చితత్వంతో కాప్చర్ చేస్తుంది. ఫోన్(2ఏ) ఫ్లిప్ కార్ట్, క్రోమా, విజయ్ సేల్స్, ఇతర ప్రముఖ అవుట్ లెట్స్‌లో బ్లాక్, వైట్ రంగుల్లో మార్చి 12, 2024 మంగళవారం నుంచి అందుబాటులోకి వస్తుంది. నెక్ బ్యాండ్ ప్రో రూ.1,999కి మార్చి 11 నుంచి విక్రయించబడుతుంది. ప్రవేశ ధరగా రూ.1799కి లభిస్తుంది.

నూతన ఫోన్ ఫోన్(2ఎ)ని

అంతర్జాతీయ సదస్సులో ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ విశ్వవిద్యాలయ విద్యార్థినికి నగదు బహుమతి

అనంతపురం, మార్చి 6 ప్రభాతవార్త బ్యూరో

మద్రాస్ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు కవిత్రయ మహాభారతం వర్తమాన సమాజం-సమాలోచన అనే అంతర్జాతీయ సదస్సులో ఉత్తమ వ్యాస ప్రచురణ, పత్ర సమర్పణకుగాను ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ విశ్వవిద్యా లయం తెలుగు శాఖ విద్యార్థిని సాకే హరిభక్త భానుశ్రీ నగదు బహుమతిని అందుకున్నా రు. అంతర్జాతీయ సదస్సులో వ్యాసం రాసి, పత్ర సమర్పణ చేసిన నలుగురు విద్యార్థులకు నగదు బహుమతులను డా.వడ్ల మాని కనకదుర్గ అమ్మమ్మ తాతయ్య కీ.శే. వడ్లమాని సుభద్రమ్మ, సోమశేఖరం పేరుతోనూ, తల్లిదండ్రులు కీ.శే. వడ్లమాని హనుమయమ్మ, రామం పేర్లతో బహుమతులను ప్రకటించారు. సదస్సులో పాల్గొని ఉత్తమ పత్ర సమర్పణ చేసిన విద్యార్థులకు ఈ బహుమతులను సమాపనోత్సవ సభలో అందించారు. ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ విశ్వవిద్యా లయం తరపున 6 మంది ప్రతి సమర్పణలు చేయగా, వారిలో సాకే హరిభక్త భానుశ్రీ నగదు పురస్కారానికి సదస్సు సంచాలకులు ఆచార్య విస్తాలి శంకర్‌రావు ఎంపిక చేశారు. ఆమె నగదు పురస్కారానికి ఎంపిక కావడం పట్ల ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ విశ్వవిద్యాలయం డీన్ ఆచార్య సి.పీలారెడ్డి, తెలు గుశాఖ అధ్యక్షులు డా.గరికపాటి గురజాడ విద్యార్థినిని ప్రత్యేకంగా అభినం దించారు. డాక్టర్ బతల్ల అశోక్‌కుమార్ హర్షం వ్యక్తం చేశారు.

బహుమతిని అందిస్తున్న దృశ్యం

రుద్రంపేటలో ఆసుపత్రి నిర్మాణానికి భూమి పూజ

అనంతపురం రూరల్, మార్చి 06 ప్రభాతవార్త:

అనంతపురం రూరల్ మండలం రుద్రంపేట గ్రామ పంచాయితీకి ఆసుపత్రి మంజూరు కావడంతో మంజూరైన ఆసుపత్రి నిర్మాణానికి గ్రామ సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్, పంచాయితీ కార్యదర్శి మల్లికా ర్జునరెడ్డి ,అధికారులతో కలసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంత రూరల్ మండ లానికి మొత్తం కురుకుంట గ్రామంలో పిహెచ్‌సి ఉండంతో ఆ పిహెచ్‌సి కొన్ని గ్రామాలకు దూరం కావడంతో పిహెచ్‌సి2ను రుద్రంపేటలో ఏర్పాటు చేయా లని అనేక సార్లు నాయకులు,ప్రజలు ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డిని కోరడంతో నాయకులు,ప్రజల కోరిక మేరకు ఆయన జిల్లా అధికారులతో మాట్లాడి రుద్రంపేటకు పిహెచ్‌సి 2ను మంజూరు చేయించడం జరిగిందన్నారు. మంజూరైన ఆసుపత్రి నిర్మాణానికి భూమి పూజ చేసి నిర్మాణ పనులు చేపట్టాలని ఎమ్మెల్యే ఆదేశించడంతో ఆయన ఆదేశాల మేరకు బుధవారం అధికారులతో కలసి ఆసుపత్రి నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే సహాయ సహకారాలతో ఈ ఆసుపత్రి నిర్మాణంను త్వరగా పూర్తి చేసి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు.ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఎంతో పాటు పడడం జరుగుతుందన్నారు.

రుద్రంపేటలో ఆసుపత్రి నిర్మాణానికి మార్కింగ్ వేస్తున్న దృశ్యం

రాబోవు ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యం కావాలి

- టిడిపి శ్రేణులకు దిశానిర్దేశం చేసిన గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్

పామిడి, మార్చి 06 ప్రభాతవార్త

రాష్ట్రంలో త్వరలో జరుగ బోయే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి గెలుపే లక్ష్యంగా సైనికుల్లా పోరాడాలని ఆపార్టీ గుంతకల్లు ఇన్ చార్జ్, మాజీ ఎమ్మెలే య జితేంద్ర గౌడ్ పిలుపునిచ్చారు. రాబోవు ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం అనుసరించాల్సిన వ్యూహాలపై పట్టణంలోని మాజీ ఎంపీపీ ఆంజనేయులుగౌడ్ స్వగృహం నందు బుధవారం సాయంత్రం జరిగిన కార్యకర్తల సమావేశంలో టిడిపి గుంతకల్లు ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెలే య జితేంద్రగౌడ్ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఈనెల 7న నా రా భువనేశ్వరి, 11న నారా లోకేష్ పర్యటనలను విజయవంతం చేయటం పై చర్చించారు. అంతకుముందు మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్ తలవాల కట్ట వెలిసిన శ్రీ కోటవరాంజ నేయస్వామి దేవాలయానికి చేరుకుని స్వామి వారిని దర్శిం చుకుని ప్రత్యేక పూజలు చేపట్టగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ యువ నా యకులు ధర్మతేజ్‌గౌడ్, పట్టణ కన్వీనర్ జింకల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి వడ్డేశివ, పామిడి క్లస్టర్ ఇన్‌చార్జ్ ఎం.హెచ్. లక్ష్మీనారాయణరెడ్డి, రైతు విభా గం రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి, నగరపంచాయతీ మాజీ చైర్మెన్ గౌస్‌ఫీర, మాజీ కౌన్సిలర్ టి.టి.రమణ్‌రావు, సీనియర్ నాయకులు పాళ్యం నారాయణస్వామి, ఆధినారాయణ, పట్రా శ్రీనివాసులు, కుమార్, ఈడిగ సాధికార పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షులు గాధిలింగగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్‌ను సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

తాటీచెర్లలో నూతన సచివాలయంను ప్రారంభించిన ఎమ్మెల్యే

అనంతపురం రూరల్, మార్చి06ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం తాటీచెర్ల గ్రామ పంచాయితీలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం,ఆరోగ్య కేంద్రం, పాలవెల్లువ కేంద్రంను రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, ఎంపి అభ్యర్థి బోయ శాంతమ్మ,స్థానిక,మండల,వార్డు సభ్యులు, నాయకులు,అధికారులతో కలసి ప్రారంభించారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అందించే సంక్షేయ పథకాలు అర్హులైన ప్రజలందరికి అందించలనే ఉద్యశ్యంతో ప్రతి గ్రామంలో సచివాలయం కేంద్రంను ఏర్పాటు చేయడం జరిగిందని వీటీ ద్వారా ప్రభుత్వ పథకాలు అందించడలో ఎక్కడ అవినీతి అక్రమాలు లేకుండా ప్రజల వద్దకే చేర్చడం జరుగుతుందన్నారు. ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలన్నారు.అనంతరం గ్రామంలో కొంత మందికి ఓటీఎస్ పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర కార్యదర్శి ధనుంజయ యాదవ్,జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరెడ్డి, మండలకన్వీనర్ గొవిందరెడ్డి, ఎంపిపి వరలక్ష్మి,వైఎస్ ఎంపిపి కృష్ణారెడ్డి,రూరల్ మండల ప్రధాన కార్యదర్శి నీరుగంటీ నారాయణరెడ్డి,కార్యదర్శి అంజనరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపిటి సిలు,వైకాపానాయకులు సచివాలయ కన్వీనర్లు,పంచాయితీ కార్యదర్శి మహేశ్వరరెడ్డి, సచివాలయ సిబ్బంది,వలంటర్లీ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తాటీచెర్లలో నూతన సచివాలయంను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే.

అంతర్‌రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో నిఘా ఏర్పాటు చేయాలి

- ఇంటర్‌స్టేట్ బోర్డర్ ఆఫీసర్ల గూగుల్ మీట్‌లో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

అనంతపురం కలెక్టరేట్, మార్చి 6 ప్రభాతవార్త

సాధారణ ఎన్నికలు-2024 నేపథ్యంలో ఇంటర్‌స్టేట్ అధికారుల మధ్య సమన్వయం వుండాలని అంతర్‌రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో నిఘా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం సార్వత్రిక ఎన్నికలు-2024 నేపథ్యంలో అంతర్‌రాష్ట్ర సరిహద్దు ప్రాంతాలకు సంబంధించి కర్ణాటక ప్రధాన ఎన్నికల అధికారి ద్వారా ఇంటర్ స్టేట్ బోర్డర్ ఆఫీసర్ల సమావేశం గూగుల్ మీట్ ద్వారా నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ నుండి ఈ గూగుల్ మీట్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, జిల్లా ఎస్‌పి కెకెఎన్ అన్బురాజన్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అనంతపురం, బళ్లారి, తదితర అంధ్ర, కర్ణాటక సరిహద్దు జిల్లాల మధ్య ఇంటర్‌స్టేట్ కనెక్టివిటీ అత్యంత ముఖ్యమైందన్నారు. ఎన్నికల దృష్ట్యా అక్రమ నగదు, మద్యం, డ్రగ్స్, ఆయుధాలు, వస్తువులు, లోహాలు, తదితర వాటి అంతర్ రాష్ట్ర తరలింపుపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలోని అంతర్ రాష్ట్ర సరిహద్దులో స్టాటిక్ చెక్‌పోస్టులు, డైనమిక్ చెక్‌పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సరిహద్దు ప్రాంతంలో అదనపు చెక్‌పోస్టులు, కాంపోజిట్ చెక్‌పోస్టులు సర్‌ప్రైజ్ చెక్‌పోస్టులు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. సరిహద్దు ప్రాంతంలో ఇబ్బంది కలిగించే వారిని, రౌడీషీ టర్లను గుర్తించి నివారణ నిర్బంధ చట్టం ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద సీజర్స్ నమోదు చేపట్టాలని, ఎలాంటి అక్రమ మద్యం, డబ్బు, డ్రగ్స్, ఆయుధాలు లాంటి ఇతర వస్తు వులు అక్రమ రవాణా జరగకుండా చూడాలన్నారు. కర్ణాటక సరిహద్దు జిల్లాల అ ధికారులు కూడా ఇందుకు సహకారం అందించాలన్నారు. సార్వత్రిక ఎన్నిక లు సజావుగా, ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ గూగుల్ మీట్‌లో కర్నూల్ జిల్లా కలెక్టర్, ఎస్‌పి, బళ్లారి జిల్లా డిప్యూటి కమీషనర్, ఎస్‌పి, తదితరులు పాల్గొన్నారు.

శివరాత్రి సందర్భంగా అన్నదాన కార్యక్రమానికి విరాళం

- తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు

శింగనమల, మార్చి 6 ప్రభాతవార్త

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మండల కేంద్రంలోని చిన్న కాలువ వీధిలో వెలిసిన భవాని శంకర ఆలయంలో అన్న దాన కార్యక్రమానికి బుధవారం తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు రూ.20వేలను ఆలయ కమిటీ నిర్వహకులకు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో మహాశివరాత్రి వేడుకలను జరు పుకోవాలని ఆ పరమశివుని ఆశీస్సులు ప్రజలందరికీ కలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు దాసరి గంగాధర్, మాజీ ఎంపిటిసి కుళ్లాయ ప్ప, ఎం ఆదినారాయణ, బండి పరుశురామ్, బెస్త నారాయణ స్వామి, బండి పరుశురామ్, కాయల సురేష్ యాదవ్, మహ్మద్ గౌస్, దేరంగుల శంకరయ్య, నాగేశ్వర్‌రెడ్డి, దాసరి వెంకటరమణ, రాజాబాబు, జడేజా, శంకర్ నారాయణ,ప్రసాద్, డి.నాగేంద్ర, నల్లప్ప, శీనానాయక్, నవీన్, నర సింహా, రంగస్వామి, కుమార్, సూర్యనారాయణ, విజయ్‌కు మార్, బాల ముని, లక్ష్మినారాయణ, బాషా, రమేష్, రామచంద్ర, ఆది, వీరాంజినేయులు, సుధాకర్‌నాయుడు, సునీల్, చిన్న, రాజు, అక్బర్, గంతా నారాయణస్వామి, రమేష్‌నాయక్, రామదాసు తదితరులు పాల్గొన్నారు.

విరాళం అందజేస్తున్న దండు శ్రీనివాసులు

ఎన్నికల ప్రవర్తన నియమావళిపై అవగాహన ఉండాలి

- జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

అనంతపురం కలెక్టరేట్, మార్చి 6 ప్రభాతవార్త

ఎన్నికల ప్రవర్తన నియమావళిపై పూర్తి స్థాయిలో అవగాహన వుండాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి పేర్కొన్నారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో సాధారణ ఎన్నికలు 2024పై గుర్తింపు రాజకీయ పార్టీల ప్రతినిధులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ విడుదల కాగానే ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వస్తుందని, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ప్రవర్తన నియమావళి పరిధిలోకి వస్తాంన్నారు. ఎన్నికల కమీషన్ ఎప్పటికప్పుడు సూచనలు ఇవ్వడం జరుగు తోందని, వాటిని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియచేయడం జరుగుతుందని, సూచనలపై అవగాహన వుండడం ఎంతో కీలకమన్నారు. ఏదైనా సందేహాలు వుంటే తమ దృష్టికి తీసుకొచ్చి నివృత్తి చేసుకోవాలన్నారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులకు ఎన్నికల్లో ఏం చేయాలి, ఏమం చేయకూడదన్న అంశాలపై పూర్తి స్పష్టత వుండాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఎట్టి పరిస్థితుల్లో ఉల్లంఘి ంచరాదన్నారు. ఎన్నికల్లో నామినేషన్ ప్రక్రియ ఎంతో ముఖ్యమైందని, వీలైనంత వరకు ముందుగానే నామినేషన్ వేసుకునేలా అభ్యర్థులకు తెలియచేయాలన్నారు. రాజకీయ పార్టీలు ఎన్నికల కమీషన్ సూచనల మేరకు ఎన్నికల ప్రక్రియపై అవగాహన వున్న వారిని పోలింగ్ ఏజెంట్లుగా నియమి ంచుకోవాలన్నారు. ఈవిఎం డెమోనిస్ట్రేషన్ ప్రక్రియ చేపట్టామని, జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఈ ప్రక్రియను చేపట్టడం జరిగిందన్నారు. ఈవిఎంలు, మాక్ పోల్, ప్రొసీజర్స్, పోల్ డే రోజు ఏమి చేయాలి అనే దానిపై సందేహాలు లేకుండా పూర్తి స్పష్టతతో వుండాలన్నారు. సోషల్ మీడియా, మీడియా మానిటరింగ్ సెల్ కూడా ఏర్పాటు చేస్తామన్నారు. పార్లమెంట్ నియోజవర్గానికి సంబంధించి 95 లక్షల రూపాయలు, అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 40 లక్షల రూపాయల వరకు అభ్యర్థులు వ్యయ ఖర్చు జరిగేలా చూడాలన్నారు. ఎన్నికల్లో వ్యయ ఖర్చు అనేది చాలా సెన్సిటివ్ పార్ట్ అని, ఏమైనా మిస్ అయినా నియమి ంచిన టీంల దృష్టికి వెళతాయన్నారు. పోలింగ్‌కు 48 గంటల ముందు చేయాల్సిన పనులపై అన్ని రకాల అంశాలపై పూర్తిగా అవగాహన అవసర మన్నారు. ఎలాంటి విమర్శలు, గొడవలు రాకుండా చూసుకోవాలన్నారు. మద్యం, డబ్బు పంపిణీ జరగకు ండా చూడాలన్నారు. పోస్టల్ బ్యాలెట్, వివిధ సివిజల్ యాప్‌ల గురించి, ఐటి అప్లికేషన్స్ పై పూర్తి అవగాహన వుండాలన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలింగ్ రోజు ఓటు వేయడంపై ఓటర్లకు అవగాహన కల్పించాలన్నారు. అంతర్‌రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో చెక్‌పో స్టులను బలోపేతం చేశామని, సీజర్స్ నమోదు చేస్తున్నామన్నారు. ఎన్నికల కమీషన్ ఇచ్చిన సూచనలు అన్ని తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ సూచిం చారు. ఈ శిక్షణా కార్యక్రమంలో డిఆర్‌డిఎ పిడి నరసింహారెడ్డి, డిసిఒ ప్రభాకర్‌రెడ్డి, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూకొఠారి, హార్టికల్చర్ డిడి రఘునా థరెడ్డి, వైసిపి ప్రతినిధులు కెవి రమణ, శ్రీనివాసులు, టిడిపి ప్రతినిధి చెరకు తోట పవన్ కుమార్, బిజెపి ప్రతినిధి ఈశ్వర్‌ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఎంఎండి ఇమామ్, సర్మాష్‌వలి, ఆమ్ ఆద్మీ పార్టీ మసూద్‌వలి, బిఎస్‌పి అంజయ్య, సిపిఎం ప్రతినిధి బాలరంగయ్య, ఎన్నికల సెల్ సూపరిం టెండెంట్ రవికుమార్, సీనియర్ అసిస్టెంట్ శామ్యూల్, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

పుట్టపర్తిలో నారా లోకేష్‌కు ఘన స్వాగతం

అనంతపురం, మార్చి 6 ప్రభాతవార్త బ్యూరో

శంఖారావం కార్యక్రమ ంలో భాగంగా బుధవారం శ్రీ సత్య సాయి జిల్లా పర్యటనకు విచ్చేసిన జాతీ య తెలు గుదేశం పార్టీ ప్ర ధాన కార్యదర్శి నారా లోకేష్ బాబుకు పుట్టపర్తి ఎయిర్‌పోర్టులో టిడిపి జిల్లా నేతలు స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే బికె.పార్థ సారధి, మాజీ మంత్రి పల్లె రఘు నాథరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తదితరులు ఉన్నారు.

నారా లోకేష్‌కు స్వాగతం పలుకుతున్న టిడిపి నేతలు

పంట నష్టపరిహారం రైతన్న ఖాతాలో జమ - జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

అనంతపురం కలెక్టరేట్, మార్చి 6 ప్రభాతవార్త

తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో బుధవారం వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించి అన్నదాతకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ ఏ సీజన్‌లో జరిగి న పంట నష్టానికి ఆ సీజన్ ముగిసేలోగానే పరిహారం అందించడంలో భాగంగా రైతన్నలకు పంట నష్టపరిహారం బటన్ నొక్కి నేరుగా జమ చేసే కార్యక్రమంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతపురం కలెక్టరేట్‌లోని వీడియోకాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రామచం ద్రా రెడ్డి, సలహా మండలి సభ్యులు వన్నూరప్ప, సుబ్బారెడ్డి, కాంతారెడ్డి, పెదిరెడ్డి, వ్యవసాయశాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ ఉమాదేవి, రైతులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్-2023లో వర్షాభావ పరిస్థితుల కారణంగా 1,79,815 హెక్టార్లలో పంట నష్టపోయిన 1,69,970 మంది రైతులకు 251.2 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ మంజూరు కావడం జరిగిందన్నారు. ఏ సీజన్‌లో జరిగిన పంట నష్టానికి ఆ సీజన్ ముగిసేలోపే పెట్టుబడి రాయితీ అనేది విడుదల చేయడం జరుగుతోందన్నారు. జిల్లాలో జూన్ నుండి అక్టోబర్ మాసాల్లో ఖరీఫ్-2023 వర్షాభావ పరిస్థితుల కారణంగా పంటలు ఎండిపోవడం జరిగిందని, కేంద్ర మార్గదర్శకాలు అనుసరించి వర్షపాతం, పంట విస్తీర్ణం, ఉపగ్రహ ఆధారిత పంటల పరిస్థితి, జల ప్రవాహం, భూగర్భ జలాలు, జలాశయాల స్థాయిల ఆధారంగా జిల్లాలో 28 మండలాలను కరు వు మండలాలుగా ప్రకటించడం జరిగిందన్నారు. మండల స్థాయి, డివిజన్ స్థాయి బృందాలను ఏర్పాటు చేసి పంట నష్టం అంచనా వేయడం జరిగిందని అందులో భాగంగా వర్షాభావ పరిస్థితుల కారణంగా నష్టపోయిన అన్ని రకాల పంటలను పరిశీలించి పంట నష్టం అంచనా వేసి ఒక రైతుకు గరిష్టంగా 2 హెక్టార్ల వరకు నష్టపరిహారాన్ని నమోదు చేసి ప్రభుత్వానికి నివేదిక పంపించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి నష్టపోయిన రైతులకు భరోకా కల్పిస్తూ పంట నష్టపరిహారం విడుదల చేశారన్నారు. అనంతరం రైతులకు 251.2 కోట్ల మెగా చెక్కును జిల్లా కలెక్టర్, తదితరులు అందచేశా రు.

రాష్ట్ర ముఖ్యమంత్రికి ధన్యవాదాలు : రైతు శంకర్‌రెడ్డి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతులకు అండగా వుంటూ వారి సంక్షేమానికి అనేక రకాల పథకాలను అమలు చేస్తున్నారని గార్లదిన్నె మండల ం కమలాపురంకు చెందిన రైతు శంకర్‌రెడ్డి పేర్కొన్నారు. ఏ సీజన్‌లో పంట నష్

ఇష్టా రాజ్యంగా దౌర్జన్యాలు చేసి బుకాయిస్తారా..

- మోసాలు, దోపిడీలు, ఎవరు చేశారో.. ఎన్నికల్లో ప్రజలే చెబుతారు - సిద్ధం సభకు జనాన్ని ఎలా తరలించారో అందరికీ తెలుసు - ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డికి, మాజీ మంత్రి పరిటాల సునీత కౌంటర్

పార్టీ కండువాను కప్పి ఆహ్వానిస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత

మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

చెన్నేకొత్తపల్లి, మార్చి 6 ప్రభాతవార్త

నియోజకవర్గంలో ఇష్టారాజ్యంగా, దౌర్జన్యాలు చేసి బనాయిస్తారా.. ప్రజల్ని ఎవరు మాయమాటలతో మోసం చేశారో.. ఎవరు దోపిడి చేశారో.. ఎన్నికల్లో ప్రజలే ఓటు ద్వారా చెబుతారని ఎమ్మెల్యే ప్రకాస్‌రెడ్డికి మాజీ మంత్రి పరిటాల సునీత కౌంటర్ ఇచ్చారు. బుధవారం చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పరిటాల సునీత మీడియాతో మాట్లాడుతూ.. ముందుగా చెన్నేకొత్తపల్లి మండలం కనుముక్కల గ్రామానికి చెందిన 10 కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీలో చేరారన్నారు. వీరిలో వైకాపా నాయకులైన బెస్త వెంకటేష్, దాసరి ఆదెప్ప, తలారి నేలకోటప్ప, తలారి లక్ష్మినారాయణ, దాసరి ఆశోక్, మంతి నరసింహులు, శ్రీనివాసులు, మాంతి గిరిజమ్మ, కిష్టప్ప తదితరులు పార్టీలోకి చేరిన వారిలో ఉన్నారు. వారందరికీ పరిటాల సునీత, పార్టీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వైసీపీ వల్ల ఎంతో మంది ఇబ్బంది పడుతున్నారని, వారంతా తెలుగుదేశం పార్టీ వైపు చూస్తున్నారన్నారు. కొంత మంది ధైర్యంగా పార్టీలోకి వస్తున్నారని కానీ ఇంకొంతమంది ఎమ్మెల్యే ప్రకాష్ సోదరులు బెదిరిస్తూ ఆపుతున్నారని ఆరోపించారు. రావాలనుకునే వారికి మేము అండగా ఉంటా మని ఆమె భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అనంతపురం జిల్లాలో నారా భువనేశ్వరి పర్యటన

- టిడిపి కార్యకర్తల కుటుంబాలను భువనేశ్వరి పరామర్శ

అనంతపురం అర్బన్‌లో నారా భువనేశ్వరి పరామర్శ

కళ్యాణదుర్గం మండలంలో రెండు గ్రామాల్లో బాధితులను నారా భువనేశ్వరి పరామర్శ దృశ్యాలు

అనంతపురం, మార్చి 6 ప్రభాతవార్త బ్యూరో

టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు పెట్టడంతో గుండె ఆగి చనిపోయిన కుటుంబాలను చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి పరామర్శించా రు. అనంతపురం జిల్లాలోని అనంతపురం అర్బన్, కళ్యాణదుర్గం నియోజకవర్గంలో బుధవారం ఆమె పర్యటించారు. అనంతపురం నగరంలోని 28వ డివిజన్‌లో పార్టీ కార్యకర్త దేరంగుల వెంకటమ్మ కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శిం చారు. చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక అక్టోబర్ 16తేదిన గుండె పోటుతో వెంకటమ్మ (70) మృతి చెందారు. వెంకటమ్మ కుటుంబ సభ్యులను ఓదార్చి ఆ కుటుంబానికి రూ.3 లక్షలు ఆర్థిక సాయంను నారా భువనేశ్వరి అందించారు. కళ్యాణ దుర్గం నియోజకవర్గం రూరల్ మండలం ఎం.కొం డాపురం గ్రామంలో పార్టీ కార్యకర్త దొడ్డి నారాయణప్ప కుటుంబాన్ని నారా భువనేశ్వరి పరామర్శించారు. చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక గత ఏడాది సెప్టెంబర్ 15న గుండెపోటుతో నారాయణప్ప (65) మృతి చెందారు. నారాయణప్ప కుటుంబ సభ్యులను ఓదార్చి, నారాయణప్ప కుటుంబానికి రూ.3లక్షలు ఆర్థిక సాయం అందించారు. కళ్యాణదుర్గం రూరల్ మండలం, ముద్ది నాయ నపల్లి గ్రామంలో పార్టీ కార్యకర్త తలారి శ్రీరాములు కుటుంబాన్ని నారా భువనేశ్వరి పరామర్శించారు. చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకో లేక గత ఏడాది సెప్టెంబర్ 11న గుండె పోటుతో శ్రీరాములు (65) మృతి చెందారు. శ్రీరాములు చిత్రపటానికి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను నారా భువనేశ్వరి ఓదార్చారు. ఈ సందర్భంగా శ్రీరాములు కుటుంబానికి రూ.3 లక్షలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు, అనంతపురం అర్బన్ టిడిపి ఇన్‌చార్జ్ వైకుంఠం ప్రభాకర్‌చౌదరి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

రాప్తాడులో ఎన్నికల శంఖారావాన్ని పూరించిన ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

- పేదలకు అండగా నిలిచిన జగనన్నకు తోడుగా ఉండండి

తల్లిదండ్రుల వద్ద ఆశీర్వాదం తీసుకుంటున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

అనంతపురం, మార్చి 6 ప్రభాతవార్త బ్యూరో

రాప్తాడు ఎమ్మెల్యేతోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, హిందూ పురం పార్లమెంట్ సమన్వయ కర్త బోయ శాంతమ్మ రాప్తాడు నియోజకవర్గంలో బుధవారం ఎన్నికల శంఖారావం పూరించారు. అనంతపురం రూరల్ మండలం తాటిచెర్ల గ్రామంలో బుధవారం ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. తోపుదుర్తి ప్రకా ష్‌రెడ్డి ముందుగా తన గ్రామంలో తల్లిదండ్రుల నుంచి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం గ్రామంలో శివాలయం, రామాలయం, పెద్దమ్మ ఆలయం, ఆంజినేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అక్కడి నుంచి తాడిచెర్లకు చేరుకున్నారు.పొలిమేరలో అమ్మవారి ఆలయంలో పూజలు చేసిన అనంతరం గ్రామంలోకి అడుగు పెట్టారు. ఆయన వెంట పార్టీ శ్రేణులు పెద్దలు పాల్గొన్నారు. జై జగన్..జైజై జగన్, తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. హిందూపురం ఎంపి సమన్వయ కర్త బోయ శాంతమ్మ, జడ్పి చైర్మన్‌బోయ గిరిజమ్మ, ఉర్దూ అకాడమి చైర్‌పర్సన్ నదీమ్ అహ్మద్, వైఎస్ఆర్‌సిపి నాయకులు, వైటి శివారెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎంఎల్ఎ తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ.. మీ అందరి ఆశీస్సులతో 2019 ఎన్నికల్లో నేను గెలిచిన తర్వాత నియోజకవర్గంలో పార్టీలకు అతీతంగా 17 వేల ఇళ్లను మంజూరు చేయించా, ఇవి కాకుండా కేంద్ర ప్రభుత్వం మరో 7 వేల ఇళ్లను మంజూ రుచేసింది. అంటే ఒక్కసారి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసినందుకు 24వేల ఇళ్లను తీసుకొచ్చాం. 2 వేల మం ది పేద రైతులకు ఉచితంగా బోర్లు వేయించా మన్నారు. జగనన్న వచ్చిన తర్వాత 4 ఏళ్ల వర్షాలు కురిశాయి. లోకేష్ యువగళం పాదయాత్ర చేపట్టినో ఆయన పాదయాత్రతోపాటు మేఘాలు వెళ్లిపోయాయి. వెస్ఆర్ రాజశేఖర్‌రెడ్డి అంటేనే వాన, నీళ్లు, ప్రాజెక్టులు, రైతులు, మళ్లీ ఆయన బిడ్డ వస్తేనే రాష్ట్రం పచ్చగా ఉంటుంది. ప్రజలు సంతో షంగా ఉంటారు. అలాంటి జగనన్నను మీరందరూ ఆశీర్వదించాలని ఎమ్మె ల్యే ప్రకాస్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి, మండల కన్వీనర్లు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

కలిసికట్టుగా పని చేద్దాం.. వైకాపాను గెలపించుకుందాం

- సంక్షేమ పథకాలన్నీ అమలు చేసి విశ్వసనీయత చాటుకున్న పార్టీ మనది - రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి - నియోజకవర్గ సమన్వయ కర్త ఎం.వీరాంజినేయులు

మాట్లాడుతున్న ఆలూరు సాంబశివారెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్ నారాయణ, సమన్వయ కర్త వీరాంజినేయులు

శింగనమల, మార్చి 6 ప్రభాతవార్త

వివక్షతకు తావు లేకుండా దేశ చరిత్రలో ఏ పార్టీ, ఏ రాజకీయ నాయకుడు ఎప్పుడు ఎన్నడూ చేయని విధంగారాష్ట్ర ప్రజలకు సం క్షేమ, అభివృద్ధి పాలనను అందించిన జగన్‌మోహన్‌రెడ్డిని మరో 30 రోజుల్లో జరగనున్న ఎన్నికల్లో అందరం కలిసి కట్టుగా పని చేసి మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామని, రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి పేర్కొన్నారు. బుధవారం నియోజకవర్గపరిధిలోని బుక్కరాయ సముద్రం మండలంలో ఎస్ఆర్ఐటి ఇంజినీరింగ్ కళాశాలలో మేము సిద్ధం, మా బూత్ సిద్ధం కార్యక్రమంలో భాగంగా బూత్ అధ్యక్షులు ఉపాధ్యక్షులతో ఆలూరు సాంబశివారెడ్డి, ఎమ్మెల్యే శంకర్‌నారాయణ, సమన్వయ కర్త వీరాంజినే యులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి బూతులను ఏ విధంగా సిద్ధం చేయాలి, బలోపేతం చేయడానికి విధులు, బాధ్యతలపై బూత్ అధ్యక్షులకు దిశ నిర్దేశం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఏ గ్రామానికి వెళ్లినా, ఏ ఇంటికి వెళ్లినా జగనన్న అందించిన సంక్షేమం కనిపిస్తుందన్నారు. విశ్వసనీయతతో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ఘనత దేశ రాజకీయాల్లో జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. జగన్ విశ్వసనీయతతో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేశారని, కాలర్ ఎగరేసి చెప్పుకోవచ్చన్నారు. బూతు ప్రెసిడెంట్, బూత్ కోర్ కమిటీ సభ్యులు తమ బూతు పరిధిలోని వాలెంటీర్లు, గృహ సారథులతో కలిసి కనీసం 60 శాతం ఓట్లు వైసీపీకి పడేలా వ్యూహాన్ని రూపొందించాలన్నారు. జగన్ అందించిన సంకే మ పథకాలను మరోసారి లబ్దిదారులకు గుర్తు చేయాలన్నారు. రానున్న ఎన్నికలకు వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవడానికి సిద్ధం అవ్వాలని కోరారు. మరింత సంక్షమ్రం, అభివృద్ధి జరగాలటే జరగబోయే ఎన్నికల్లో జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, బూత్ అధ్యక్షులు వైస్ ప్రెసిడెంట్లు తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్తు తరాల ఉన్నతిని ఆకాంక్షిస్తున్న నేత సీఎం జగన్

చంద్రబాబు హామీలను ప్రజలు విశ్వసించరు - అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

సంక్షేమాన్ని వివరిస్తున్న ఎమ్మెల్యే అనంత

అనంతపురం సిటీ, మార్చి 6 ప్రభాతవార్త

భవిష్యత్ తరాల ఉన్నతిని ఆకాంక్షిస్తూ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అనేక విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారంచుట్టారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఇంటింటికీ వైసీపీ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డి నగరంలోని రెండవ డివిజన్‌లో ఇంటింటికీ వెళ్లి వైసీపీ పాలనలో జరిగిన అభివృద్ధి సంక్షేమాన్ని వివరించే బ్రౌచర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మో హన్‌రెడ్డి అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా అనేక పథకాలను అమలు చేస్తున్నారన్నారు. 14 ఏళ్లపాటు సీఎంగా పని చేసిన చంద్రబాబు ఏ ఒక్కనాడు ప్రజా సంక్షేమాన్ని, అభివృద్ధిని పట్టించు కోలేదన్నారు. చంద్రబాబుపాలనలో అర్హులకు ఏ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిన పాపాన పోలేదన్నారు. దివంగత నేత వైఎస్ఆర్ ముఖ్య మంత్రి అయ్యాక కులాలు, మతాలు, పార్టీలు చూడకుండా అర్హత ప్రా మాణికంగా సంక్షేమ పథ కాలు అందించారని నేడు ముఖ్యమంత్రి సైతం అదే విధానాన్ని అమలు పరు స్తున్నారన్నారు. అధికా రం కోసం చంద్రబాబు నాయుడు అనేక అమలు కాని హామీలను గుప్పిస్తున్నారని అందులో భాగంగానే బిసి డిక్లరేషన్ అంటూ నిన్న హడా వుడి చేశారన్నారు. చంద్రబాబు ఎన్ని జిమ్మిక్కులు చేసినా ప్రజలు ఎవరూ వాటిని విశ్వసించరన్నారు. మరోమారు రాష్ట్రంలో ప్రజలంతా వైసీపీకి అండగా నిలిచేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, వైసీపీ నేతలు పాల్గొన్నారు.

పోలీసు సంక్షేమ కార్యక్రమాలు అమలుపై జిల్లాఎ స్పీ సమీక్ష

అనంతపురం, మార్చి 6 ప్రభాతవార్త ప్రతినిధి

అనంతపురం జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో జిల్లాపోలీసు హెడ్‌క్వార్టర్స్‌లో సిబ్బంది కోసం అమలు చేస్తున్న సంక్షేమం కార్యక్రమాలను బుధవారం జిల్లా ఎస్పీ శ్రీ కెకెఅన్బురాజన్ సమీక్షించారు. పోలీసు సిబ్బంది, వారి కుటుంబాల కోసం సంక్షేమ కార్యక్రమాలను ఇంకా అభివృద్ధి చేసేలా ఈ సమావేశంలో చర్చించారు. పోలీసు అధికారులు, స్పెషల్ బ్రాంచి అధికారులు, పోలీసు వెల్ఫేర్ కమిటీ, అసోషియేషన్ సభ్యులతో ఎస్పీ మాట్లాడారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ ఆర్.విజయభాస్కర్‌రెడ్డి (పరిపాలన), ఏఆర్ అదనపు ఎ స్పీ ఎస్.లక్ష్మినారాయణరెడ్డి, ఎస్‌బి సిఐలు జాకీర్ హుస్సేన్, ఇందిర, ఆర్ఐలు రాముడు, రెడ్డెప్పరెడ్డి, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్‌నాథ్, సుధాకర్‌రెడ్డి, గాండ్ల హరినాథ్, తేజ్‌పాల్ తదితరులు పాల్గొన్నారు.

సమీక్షలో మాట్లాడుతున్న ఎస్పీ అన్బురాజన్

ఏయ్ ఊరికే పో - ఎమ్మెల్యే వైవీఆర్.. ఏం సార్ భయపడిస్తావా - పామిడి వీరా..

- వైఎస్ఆర్ ఆసరా చెక్కు పంపిణీ వేదికపై ఎమ్మెల్యే ఏడిసిసిబి మాజీ చైర్మెన్ మధ్య వాగ్వివాదం - రాజకీయ సభలా మారిన వైఎస్ఆర్ ఆసరా చెక్కు పంపిణీ కార్యక్రమం - గందరగోళం పోలీసుల జోక్యంతో సద్దుమనిగిన సమస్య - చంద్రబాబు పవన్‌కళ్యాన్ గుమ్మనూరుపై విరుచుపడ్డ ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి

ఎమ్మెల్యే వైవీఆర్ ఏడిసిసి బ్యాంకు మాజీ చైర్మెన్ పామిడి వీరా వాగ్వివాదం

ఏడిసిసి బ్యాంకు మాజీ చైర్మెన్ పామిడి వీరాను చుట్టుముట్టిన పోలీసులు

స్వయం సహాయక మహిళా సంఘాల మహిళలకు చెక్కును పంపిణీ చేస్తున్న దృశ్యం

పామిడి, మార్చి 06 ప్రభాతవార్త

వైఎస్ఆర్ ఆసరా చెక్కు పంపిణీ వేదికపై ఎమ్మెల్యే ఏడిసిసి బ్యాంకు మాజీ చైర్మెన్ మధ్య వాగ్వివాదం చోటుచేసు కుంది. పామిడి గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు చెందిన 828 సం ఘాల్లోని 8169 మంది స్వయం సహాయక సంఘాల మహిళ లకు వైఎస్ఆర్ ఆసరా పథకం కిం ద 4వ వ విడత రూ.6.44 కోట్లను జమ చేయటంలో బాగంగా బుధ వారం పట్టణంలోని ఫారెస్టుబంగ్లా సమీపంలో ఎంపీపీ భోగాతి మురళీ మోహన్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సభకు గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెం కట్రామిరెడ్డి హాజరయ్యారు. ఉదయం 11 గంటలకు జరగాల్సిన సభ మద్యా హ్నం 12,40 మొదలలైంది. ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి ఎమ్మెలే్య వై.వెంకట్రామిరెడ్డి, ఏడిసిసి బ్యాంకు చైర్‌పర్సన్ లిఖిత, మాజీ చైర్మెన్ పామిడి వీరాంజనేయులు, జడ్పీటీసీ సభ్యురాలు లావ నూరు శోభామధు సూదన్‌రెడ్డి, పామిడి వైస్ఎంపీపీలు నక్కా సౌభాగ్యలక్ష్మి, కాయల మహేష్, గుత్తి మార్కెట్‌యార్డ్ చైర్‌పర్సన్ సునీలాయాదవ్, గుంతకల్లు మున్సిఫల్ వైస్‌చైర్‌పర్సన్ నైరుతీరెడ్డిలను ఆహ్వానించిన వెంటనే ఎమ్మెలే్య వై.వెంకట్రామిరెడ్డి మాట్లాడటానికి ప్రయత్నించగా ఏడిసిసి బ్యాకు మాజీ చైర్మెన్ పామిడి వీరాంజనేయులు లేచి ఏడిసిసి బ్యాంకు చైర్‌పర్సన్ లిఖితను మాట్లాడాలి ంచాలని సూచించటం అందుకు ఎమ్మెలే్య వైవీఆర్ సమయం లేదు అనటం వెంటనే పామిడి వీరా నువ్వు సమయానికి రాకుండా ఆలస్యంగా వచ్చి సమయం లేదంటే ఎలా.. కార్యక్రమం ఎందుకు నిర్వహిస్తున్నారు.. మ హిళలు ఉన్నారు వారి కోసం పార్టీ గురించి మహిళ అయిన ఏడిసిసి బ్యాం కు చైర్‌పర్సన్ మాట్లాడటానికి అవకాశం ఇవ్వరా మహిళను అవమానిస్తారా.. అని అనటంతో అందుకు స్పందించిన ఎమ్మెల్యే వైవీఆర్ నా కూతురు ఉంది మిగిలిన వారున్నారు.. ఎవ్వరూ మాట్లాడటానికి సమయం లేదు నేనే మాట్లాడుతాను గలాట చేయటానికి వచ్చావా.. ఎవరయ్యా నిన్ను పిలిచింది.. ఏయ్ ఊరికే పో.. అన్నీ నాకు తెలుసని అనటం నీకేం తెలుసు భయపడి స్తున్నారా సార్ అంటూ పామిడి వీరాంజ నేయులు ప్రతిస్పందిం చటం ద్వార వేధకపై గందరగోళ పరిస్థితి నెలకొనగా సిఐ రాజశేఖర్‌రెడ్డి సూచనలతో పోలీసు సిబ్బంది వేధికపైకి చేరుకుని పామిడి వీరాంజనేయులుకు చుట్టుముటి సర్దిచెప్పటంతో సమస్య సద్దుమనిగింది. అనంతరం ఎమ్మెల్యే వై.వెంకట్రా మిరెడ్డి మాట్లాడుతూ మహిళాభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా అన్నివర్గాల అభ్యున్నతికి పాటుపడుతున్న ఘన త జన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ కళలను సాకారం చేయటానికి సచివాలయ వ్యవస్థను తీసు కొచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నిరుద్యోగ యువతికి ఉద్యోగ అవకాశాలను కల్పించి సంక్షేమ పథకాలను నేరుగా ప్రజల ధరికి చేరుస్తున్నారని తెలిపారు. మహిళల సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేస్తున్న ప్రభుత్వం వైఎస్ఆర్ ఆసరా పథకంతో బాసటగా నిలుస్తోందన్నారు. 2019 నాటికి ఏ మహిళా సంఘానికి ఎంతమేర అప్పు ఉన్నదో అంతే మొత్తాన్ని నాలుగు విడ తలుగా మాపీ చేస్తామని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇచ్చన హామి మేరకు నాలుగు విడతలుగా మహిళా సంఘాల బాంకు ఖాతాలోకి రూ.28.50 కోట్లను జమ చేశారన్నారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం కారి్మకశాఖ మంత్రిగా ఉన్న టువంటి గుమ్మనూరు జయరాం తన ఆలూరు నియోజకవర్గంలో ఆక్ర మణలు, దౌర్య న్యాలకు నిదర్శనంగా నిలువటం కారణంగా జన్మోహ న్‌రెడ్డి ఆలూరు టికెట్‌ను నిరాకరించి కర్నూలు ఎంపీగా పోటీ చేయాలని సూచ టంతో వెంటనే ఆయన పార్టీ, ప్రభుత్వంపై అనేక విమర్శలకు దిగుతూ టిడిపిలో చేరిపోయి తన దౌర్జన్యాలు, ఆక్రమణలకు గుంత కల్లును కేరాఫ్ ఆడ్రస్‌గా నిలిపేందుకు ఇక్కడి నుండి పోటీ చేయాలని చేస్తున్న ప్రయత్నాల ను ప్రజలు అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ఇదేక్రమంలో 14 ఏళ్ళు ముఖ్యమ ంత్రిగా ఉన్నటువంటి చంద్రబాబు నాయుడుకు మహిళల అభ్యున్నతి అప్పుడు కనపడలేదా ఎంటూ ఎద్దేవ చేస్తూనే జగన్మోహన్‌రెడ్డిని పాతాలానికి తొక్కేస్తానని పావళా పవన్‌కళ్యాన్ చెప్పటం దయ్యాలు వేదాలు వల్లించినట్లుందని విరుచుపడ్డారు. ఫలితంగా వైఎస్ఆర్ ఆసరా చెక్కు పంపిణీ కార్యక్రమం కాస్త రాజకీయ సభలా మారిపోవటం గమనార్హం. అనంతరం ఎమ్మెలే్య వై.వెంకట్రామిరెడ్డి ముఖ్యమంత్రి జగన్మోన్‌రెడ్డి చిత్రపటానికి పాలా భిషేకం చేసి స్వయం సహాయక సంఘాల మహిళలకు వైఎస్ఆర్ ఆసరా పథకం కింద 4వ వ విడత రూ.6.44 కోట్ల చెక్కును పంపిణీ చేయగా వారంతా ఆయ నను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాసరావు, ఈఓఆర్‌డి శశికళ, డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మినారాయణరెడ్డి, మెప్మా టిఎంసి చంద్రశేఖర్, వెలుగు ఏపిఎం అరుణ, రామలింగ, వైసీపీ కన్వీనర్లు పాళ్ యం నారాయణరెడ్డి, జోజోడే కుమార్, కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి లావనూరు మధుసూదన్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్కలూరు దిలీప్‌రెడ్డి, గుత్తి మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మెన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి, జేసిఎస్ మండల ఇన్‌చార్జ్ ఎన్నారై కుమార్‌రెడ్డి, సీనియర్ నాయకులు జానకి రామిరెడ్డి, చుక్కలూరు రామకృష్ణారెడ్డి, బెల్లాల రమణారెడ్డి, రఘువీర్‌రావు, పి.కొండాపురం సునీల్‌రెడ్డి, పి,కొత్తపల్లి ఎం.హెచ్. అనీల్‌కు మార్‌రెడ్డి, మునగల రంగనాయకులు, ఆర్‌సి వెంకట్రామిరెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, రామురెడ్డి, అనిమిరెడ్డి, రాష్ట్ర బిసి, ఫైనాన్స్ కార్పోరేషన్ల డైరెక్టర్లు అడ్వకేట్ దత్తు, కుమ్మెత లక్ష్మి, మహిళా సంఘాల సభ్యులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధిచేసి చూపిస్తా

రూ.2.70లక్షల సీఎం రీలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ... మెట్టు

ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న మెట్టు గోవిందరెడ్డి

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందిస్తున్న మెట్టు

రాయదుర్గం, మార్చి 06 ప్రభాతవార్త:

రాయదుర్గం నియోజకవర్గం ప్రజలు ఒక్క అవకాశం ఇస్తే రాయదుర్గంను అభివృద్ధిచేసి చూపిస్తానని వైకాపా నియోజకవర్గం సమన్వ యకర్త, వైకాపా అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి విజ్ఞప్తి చేశారు. బుధవారం సాయంకాలం పట్టణంలోని 5వ వార్డులో ఆయన పర్యటించి ఆత్మీయ పరకరింపుతో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ముందుకు సాగుతున్నాడన్నారు. అదే విధంగా మరోసారి ఈ సార్వత్రిక ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. నియోజ కవర్గ ప్రజలు వైకాపాను ఆదరిస్తే మరింత అభివృద్ధి చేసి నియోజకవర్గాన్ని ముందుకు తీసుకెళుతామన్నారు. ఇప్పటికే గ్రామాలోకానీ, పట్టణంలోని వార్డుల్లో కానీ ప్రజలు వైకాపా ప్రవేశపెట్టిన పథకాల గురించి సానుకూలం ఉన్నారని, ప్రతి ఇంటికి పథకాలు అందుతున్నాయని, నేను వార్డుల్లో తిరిగిన ప్రతి ఒక్కరు నన్ను ఆశీర్వదిస్తున్నారని, ఈసారి ఎమ్మెల్యేగా నన్ను గెలిపించడానికి నియోజకవర్గ ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.

పేదవారికి ఏకష్టం వచ్చినా దుకునే గొప్ప హృదయం జగన్‌ది. ...పేదవవారికి ఏ కష్టం వచ్చినా నేనున్నానని చెప్పి ఆదుకునే గొప్ప హృదయం ఉన్న నాయకుడు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని రాయ దుర్గం నియోజకవర్గం సమన్వయకర్త, వైకాపా అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి అన్నారు. పట్టణంలోని 9వ వార్డులో ఉ న్న అలా వేలు ప్రహ్లాదరావు సీఎం రీలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోగా వారికి రూ. 2.70లక్షలు మంజూరు కావడంతో ఆయన బుధవారం బాధిత కుటుం బం ఇంటికి వెళ్లి చెక్కును అందజేశారు. దీంతో ఆ కుటుంబ సభ్యులు సంతో షం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదల జీవితాల్లో సీఎం రిలీఫ్ ఫండ్ వెలుగులు నింపుతోందన్నారు. ఆదప కాలంలో ఈ మొత్తం ఉపయోగపడుతుందన్నారు. ముఖ్య మంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి చేదోడు, వాదోడుగా ఉంటూ ఆపదలో అన్నలా సంక్షేమ పథకాలతో ఆదుకోవడానికి ఎప్పుడు ముందుంటాడన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు అరవ శివప్ప, పొరాళ్ల శివ, మేకల శ్రీనివాసులు, పైతోట సంజీవ, వలీబాషా, ముస్తాక్, డిష్ గోవిందు తదితరులు పాల్గొన్నారు.

మరణించిన తలారి వన్నూరప్ప కుటుంబాన్ని పరామర్శించిన నారా భువనేశ్వరీ

ప్రజలకు అభివాదం చేస్తున్న నారా భువనేశ్వరీ

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న నారా భువనేశ్వరీ

కణేకల్లు, మార్చి 06 ప్రభాతవార్త:

తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అరెస్టు చేసి జైల్లో పెట్టడంతో ఈ వ